www.vishalabharati.com
epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
03.07.2024
సంపుటి:2 సంచిక:260

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక



## ఆన్‌లైన్‌లో సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల స్వీకరణ

..మిగతా 2 లో



## ఘోర విషాదం

- అధ్యాత్మిక కార్యక్రమంలో తొక్కిసలాట
- 107 మంది దుర్మరణం
- వందలాదిమందికి తీవ్ర గాయాలు
- కార్యక్రమం ముగిసిన వెంటనే గుంపులుగా వెళ్లిన జనం
- తోపులాట జరగడంతోనే..
- క్షతగాత్రులకు వైద్యం అందించాలని పీఎం ఆదేశం

..మిగతా 2 లో





## సినిమా పెద్దలకు సామాజిక బాధ్యత ఉండాలి

### రాయితీ కావాలంటే డ్రగ్స్ అవగాహన వీడియోలు చేయాల్సిందే

- చిరంజీవి ఈ విషయంలో ఆదర్శప్రాయం
- వీడియోలు చేస్తేనే సినిమాలకు అనుమతి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు
- టీజీ న్యాబ్ వాహనాలు ప్రారంభం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలుగు సినీ పరిశ్రమలో ఉండే ప్రముఖులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచన చేశారు. ఇక నుంచి ఎవరైనా కొత్త సినిమా విడుదల సందర్భంగా టికెట్ ధరలు పెంచాలంటూ ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంటే, వాళ్లు డ్రగ్స్, సైబర్ క్రైమ్ నియంత్రణకు కృషి చేస్తూ ఓ వీడియో చేయాలని చెప్పారు. ఇది కచ్చితమైన షరతు అని పేర్కొన్నారు. హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో టీజీ న్యాబ్, సైబర్

..మిగతా 2 లో



## 213 మంది ఖైదీలకు విముక్తి

- క్షమాభిక్ష పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం
- హైలెవల్ కమిటీకి అర్హుల జాబితా
- కేంద్ర, రాష్ట్ర మార్గదర్శకాలకు అనుగుణంగానే..
- సిఎం రేవంత్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ప్రభుత్వం 213 మంది ఖైదీలకు క్షమాభిక్ష పెట్టింది. దీర్ఘకాలంగా జైళ్లలో మగ్గుతున్న తమ కుటుంబ సభ్యులను విడుదల చేయాలని ఖైదీల కుటుంబ సభ్యులు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజా పాలనలో దరఖాస్తులు అందజేశారు. వారి అభ్యర్థనపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర, రాష్ట్ర

..మిగతా 2 లో



## స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

- గ్రామాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది
- ప్రభాకర్ ఆత్మహత్య దురదృష్టకరం
- రైతుల తరపున పోరాడతాం
- మాజీ మంత్రి హరీశ్ రావు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో అనేక అభివృద్ధి చేసినట్లు మాజీ మంత్రి బీఆర్ఎస్ నేత హరీశ్ రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో ఏడు నెలల గ్రామాలను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. 7 నెలల్లో గ్రామాలకు 7 పైసలు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం

..మిగతా 2 లో

## రాహుల్ గాంధీవి పిల్ల చేష్టలు

### గతంలోనూ ఇలాగే చేశారు

- కన్ను కొడతారు.. ఆలింగనం చేసుకుంటారు
- ఆయన వ్యాఖ్యలను జనం మరిచిపోరు
- హిందువులది హింసాత్మక వైఖరి అంటారా?
- దళిత, ఓబీసీ వ్యతిరేక వైఖరి కాంగ్రెస్ పార్టీదే
- అందుకే అంబేద్కర్ నెహ్రూ కేబినెట్ నుంచి వైదొలిగారు
- అడుగడుగునా అడ్డం తగిలిన విపక్ష సభ్యులు
- మణిపూర్ పై చర్చించాలంటూ పట్టు
- లోక్ సభలో ప్రధాని నరేంద్ర మోడీ



**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

లోక్ సభలో ప్రధాని మోదీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లక్ష్యంగా తనదైన శైలిలో ఘాటు విమర్శలు చేశారు. రాహుల్ గాంధీ నిన్న (జూలై 1) లోక్ సభలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై మోదీ తీవ్రంగా స్పందించారు. రాహుల్ గాంధీ చేసిన ఆ వ్యాఖ్యలు దేశ ప్రజలు చాలా ఏళ్ల వరకూ మర్చిపోబోరని.. హిందువులది హింసాత్మక వైఖరి అని రాహుల్ మాట్లాడడం ద్వారా ఆయన సానుభూతి పొందాలని చూస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ మాట్లాడిన మాటలపై దేశ ప్రజలు కూడా ఆలోచన చేయాలని మోదీ పిలుపు ఇచ్చారు. మంగళవారం (జూలై 2) లోక్ సభలో ప్రధాని మోదీ.. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సుదీర్ఘంగా ప్రసంగించారు. ఈసందర్భంగా రాహుల్

..మిగతా 2 లో



## నీట్‌పై లోక్‌సభలో చర్చించాలి..

- ప్రధాని మోడీకి రాహుల్ గాంధీ లేఖ
- 28న ఉభయసభల్లో చర్చకు రావాలి..
- రాహుల్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించిన స్పీకర్

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

నీట్ అంశంపై లోక్‌సభలో బుధవారం చర్చించాలంటూ ప్రధాని నరేంద్ర మోదీకి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మంగళవారం లేఖ రాశారు. విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా నీట్ అంశంపై చర్చించాలన్నారు. 24లక్షల మంది నీట్ అభ్యర్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నిర్మాణాత్మకంగా వ్యవరించడమే తమ లక్ష్యమని లేఖలో పేర్కొన్నారు. ఈ చర్చకు ప్రధాని నాయకత్వం వహించడం సముచితమని తాను నమ్ముతున్నాన్నారు. జూన్ 28న పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ అంశంపై చర్చకు ప్రతిపక్షాలు

..మిగతా 2 లో

## మళ్ళీ మనమే గెలుస్తాం

- ఈ సారి గెలిస్తే 15 ఏండ్లు పవర్ లోనే..
- కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తం .. పవర్ కోల్పోవడం ఖాయం
- కొంతమంది అధికారం కోసం అర్రుల చాస్తున్నారు
- నాలుగు రోజులు పార్టీ పవర్ లో లేకపోతే ఉండలేకపోతున్నారు
- అటువంటి లీడర్లు పోయినా పెద్దగా నష్టం :కేసీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తదని, మరో 15 ఏళ్ళు అధికారంలో ఉంటదని ఆ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ధీమా వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీకి ఒక లక్షణం ఉందని, ఒకసారి అధికారంలోకి వస్తే పిచ్చిపిచ్చి పనులన్నీ చేసి ప్రజల చేత ఛీ అనిపించుకునేలా వాళ్ళు ప్రవర్తిస్తారని అన్నారు. గతంలో ఎన్టీఆర్ పాలన తర్వాత అలాగే జరిగిందని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రంలోని బీఆర్ఎస్ పార్టీ జడ్పీ చైర్మన్లతో మంగళవారం ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జడ్పీ చైర్మన్లు అందరూ రాష్ట్రం అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని, విజయవంతంగా పదవీకాలాన్ని పూర్తి చేసినందుకు అందరికీ శుభాకాంక్షలని చెప్పారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రజా జీవితంలో ఒకసారి నిలిచిన తర్వాత అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల కోసం పని చేసేటోళ్లే నిజమైన రాజకీయ నాయకులని కేసీఆర్ అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నీ సవ్యంగా నడిచాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కరెంటు, తాగునీటి



ఇబ్బందులతోపాటు శాంతి భద్రతల సమస్య తలెత్తి మతకల్లోలాలు కూడా చెలరేగడం బాధ కలిగిస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు.అప్పుడు ఉన్న అధికారులే ఇప్పుడు ఉన్నప్పటికీ శాంతి భద్రతల సమస్య ఎందుకు వస్తున్నదో ఆలోచించాలని

..మిగతా 2 లో



## సుప్రీంకోర్టును ఆశ్రయించిన నితీశ్ సర్కారు

- 65శాతం రిజర్వేషన్ల రద్దు హైకోర్టు తీర్పుపై సవాల్
- 50 నుంచి 65శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం

..మిగతా 2 లో



## దీక్ష విరమించిన మోతీలాల్

- అనారోగ్యంతో విరమణ.. నిరుద్యోగుల పక్షాన గత 9 రోజుల దీక్ష
- 9 రోజుల దీక్షలో ఒక్క ఉద్యోగం పెరగలేదు
- నేటి నుంచి ప్రత్యక్ష పద్ధతిలో నిరసనలు కొనసాగిస్తా
- డిమాండ్లు నెరవేర్చేవరకూ వెనక్కి తగ్గను :మోతీలాల్ నాయక్

..మిగతా 2 లో

# ఆన్‌లైన్‌లో సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల స్వీకరణ

**- తెలంగాణ గవర్నమెంట్**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల స్వీకరణపై తెలంగాణ గవర్నమెంట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రజల నుంచి వచ్చే అప్లికేషన్లను ఆన్‌లైన్‌లో మాత్రమే స్వీకరించనుంది. ఈ మేరకు https//cmrf.telangana.gov.in వెబ్‌సైట్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. సీఎం ఆర్ఎఫ్ నిధులు పక్కదారి పట్టాయన్న ఆరోపణల నేపథ్యంలో, పారదర్శకతతో నిర్వహించాలన్న సీఎం ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈనెల 15 వరకు ప్రజల నుంచి ఆఫ్‌లైన్‌లో వచ్చే అర్జీలను అధికారులు స్వీకరిస్తారు. ఆ తర్వాత నుంచి ఆన్‌లైన్‌లో మాత్రమే సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని రాష్ట్ర సర్కార్ స్పష్టం చేసింది. అనారోగ్యం బారిన పడిన వారు వైద్య చికిత్స నిమిత్తం ప్రభుత్వ సాయం కోసం సీఎంఆర్ఎఫ్‌లో దరఖాస్తు చేసుకునే వీలుంటుంది. వినతుల పరిశీలన అనంతరం ప్రభుత్వం అర్హత కలిగిన వారికి సాయం అందజేస్తుంది.

# ఘోర విషాదం

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

ఉత్తరప్రదేశ్‌లో మంగళవారం తీవ్ర విషాదం చోటు చేసుకుంది. హాథ్రస్ జిల్లాలోని ఓ ఆధ్యాత్మిక కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాటలో 107మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఒక్కసారిగా తోపులాట జరగ్గా పదుల సంఖ్యలో మృతి చెందారు. ఇప్పటివరకూ అధికారిక లెక్కల ప్రకారం 107 మంది మృతి చెందినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో పలువురు తీవ్రంగా గాయపడగా.. వీరిలో చిన్నారులు, మహిళలు ఉన్నారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అధికారులు ఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఇటా ఆస్పత్రికి తరలించారు. రతీభాన్‌పూర్‌లో శివారాధనకు సంబంధించిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముగియగానే స్థానికులు ఒక్కసారిగా గుంపులుగా వెళ్లారు. దీంతో ఒక్కసారి తోపులాట జరిగి దుర్ఘటన చోటు చేసుకుంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

**ఘటనపై దర్యాప్తునకు ఆదేశం**

ఈ దుర్ఘటనపై సీఎం యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని.. ఘటనా స్థలం వద్ద సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తునకు ఆదేశించారు. జిల్లా అధికార యంత్రాంగం ఈ ఘటనపై ఉన్నత స్థాయి దర్యాప్తు చేస్తోందని కలెక్టర్ ఆశీష్ కుమార్ తెలిపారు. 'ఇప్పటివరకూ 107 మంది వరకూ మృతి చెందినట్లు వైద్యులు చెబుతున్నారు. క్షతగాత్రులు, మృతుల కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాం. ఓ ప్రైవేట్ కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాటలో ఈ విషాదం చోటు చేసుకుంది' అని పేర్కొన్నారు.

ఇప్పటివరకూ పలు మృతదేహాలను పోస్టుమార్టం కోసం తీసుకువచ్చారని.. గాయపడ్డ వారికి చికిత్స అందిస్తున్నట్లు ఇటా చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఉమేశ్ త్రిపాఠి వెల్లడించారు. మృతుల్లో ఎక్కువ మంది మహిళలు, ముగ్గురు చిన్నారులు ఉన్నారని చెప్పారు. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడవుతాయని అన్నారు.

**రాష్ట్రపతి తీవ్ర దిగ్భ్రాంతి**

ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హాథ్రాస్‌లో అధిక సంఖ్యలో భక్తులు మరణించడం తీవ్ర బాధాకరమని అన్నారు. మృతుల



కుటుంబాలకు ఆమె ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు అధికారిక ట్విట్టర్ ఖాతాలో ట్వీట్ చేశారు.

**అమిత్ షా దిగ్భ్రాంతి**

ఈ ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని.. బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'యూపీలోని హాథ్రాస్ జిల్లాలో జరిగిన తొక్కిసలాట ఘటన చాలా బాధాకరం. ఇందులో తమ వారిని కోల్పోయిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. గాయపడ్డ వారంతా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా. బాధితులకు ప్రభుత్వం యంత్రాంగం అన్ని విధాలా సహాయం చేస్తోంది.' అని ట్వీట్ చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**మొదటిపేజీ తరువాయి**

గ్రామ పంచాయతీలకు నిధులు ఇచ్చిందని, తద్వారా దేశానికే తెలంగాణ గ్రామాలు ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు.

స్థానిక సంస్థలకు ఎన్నికలు పెట్టే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి కనిపించడం లేదని విమర్శించారు. సర్పంచుల పదవీకాలం ముగిసిందని, ఎంపీటీసీ, జడ్పీటీసీల పదవీకాలం కూడా ముగుస్తోందని, స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రతి గ్రామానికి ఒక చెత్త సేకరణ ట్రాక్టర్ కేటాయించామని చెప్పారు. పంచాయతీ అవార్డుల్లో ఎక్కవ భాగం తెలంగాణ గ్రామాలకే వచ్చేవని వెల్లడించారు. గ్రామ పంచాయతీలకు ఉద్యోగుల జీతం ఖర్చు చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మిన నిరుద్యోగులను నిలువునా ముంచారని హరీశ్ రావు విమర్శించారు. ఆంక్షలు తప్ప ఫించన్లు లేవని, రెండు నెలల పింఛన్ బాకీ పడిందని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ కు ఓటేసిన పాపానికి, నేతల దాష్టీకానికి రైతు ప్రభాకర్ ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభాకర్ ఆత్మహత్య దురదృష్టకరమని, రాష్ట్రంలో ఎంత విషాదకర పరిస్థితులు ఉన్నాయో దీన్ని బట్టి అర్థం అవుతోందన్నారు. ప్రభాకర్ చెప్పిన పేర్లతో తండ్రి ఫిర్యాదు ఇస్తే పోలీసులు తీసుకోవడం లేదని ఆరోపించారు.

ప్రభాకర్ చావుకు కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ఎవరైనా స్పందించి ఉంటే ఆయన బతికి ఉండేవారన్నారు. రైతుల తరపున పోరాడతాం కాపాడుకుంటామని, ఆత్మహత్యలు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభాకర్ మృతి కారణమైన వారిని అరెస్ట్ చేసి, ఆ భూమి కుటుంబానికి అప్పగించాలని డిమాండ్ చేశారు. 25 లక్షల పరిహారంతో పాటుగా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు.

# నీట్‌పై లోక్‌సభలో చర్చించాలి..

**మొదటిపేజీ తరువాయి**

కోరగా.. తిరస్కరించిన విషయం తెలిసిందే. అంశంపై మరోసారి చర్చించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ అంశంపై చర్చిస్తామని లోక్‌సభ స్పీకర్ ప్రతిపక్షాలకు హామీ ఇచ్చారన్నారు.

తమ ఏకైక ఆందోళన దేశంలోని సుమారు 24లక్షల మంది నీట్ అభ్యర్థులు క్షేమమని.. లక్షల కుటుంబాల తమ పిల్లల పోషణ కోసం వ్యక్తిగత త్యాగాలు చేశాయన్నారు. నీట్ పేపర్ లీక్ అనేది ఎంతో మంది అభ్యర్థుల చిరకాల స్వప్నానికి ద్రోహం చేయడమేనన్నారు. సమస్య పరిష్కారానికి ప్రజాప్రతినిధులు ధైర్యంగా నిర్ణయాత్మకమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, వారి కుటుంబాలు ఆశిస్తున్నాయన్నారు. గత ఏడేళ్లలో 70పైగా పేపర్లు లీక్ అయ్యాయని, దీంతో 2 కోట్ల మంది విద్యార్థులపై ప్రభావం పడిందని లేఖలో రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇక సోమవారం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా లోక్‌సభలో రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. నీట్ పేపర్ లీక్‌తో సహా అన్ని అంశాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ విషయం తెలిసిందే.

రాహుల్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించిన స్పీకర్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సోమవారం లోక్‌సభలో చేసిన ప్రసంగంలోని కొన్ని పదాలను స్పీకర్ రికార్డులను నుంచి తొలగించారు. అధికార పక్షం అభ్యంతరాలతో హిందూమతాన్ని ఉద్దేశించి రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు సహా బీజేపీ, ఆర్ఎస్ఎస్, అగ్నివీర్, మోదీ, నీట్ పరీక్షల్లో అక్రమాలపై ప్రతిపక్ష నేత అన్న మాటలను తొలగిస్తున్నట్లు లోక్‌సభ సచివాలయం ప్రకటించింది.

ఈ విషయంపై రాహుల్ గాంధీ స్పందించారు. 'ప్రధాని మోదీ తన ప్రపంచంలోని నిజాలను మాత్రమే తొలగించగలరు. కానీ, వాస్తవ ప్రపంచంలో సత్యాన్ని ఎవరూ తొలగించలేరు. నేను ఏమి చెప్పినా అది పూర్తిగా నిజమే ఉంటుంది. మోదీ ఎంత కావాలనుకుంటే అంత తొలగించుకోవచ్చు. కానీ ఎప్పటికీ సత్యమే గెలుస్తుంది' అని రాహుల్ గాంధీ అన్నారు. అంతకుముందు రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై చర్చ సందర్భంగా హిందుత్వ అంశంపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు లోక్‌సభలో పెను దుమారానికి దారితీశాయి.

# సుప్రీంకోర్టును ఆశ్రయించిన నితీశ్ సర్కారు

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

నితీశ్‌కుమార్ నేతృత్వంలోని బిహార్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. 65శాతం రిజర్వేషన్లను రద్దు చేస్తూ పాట్నా హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేసింది. బిహార్‌లో నితీశ్ కుమార్ సర్కారు ఇటీవల సవరించిన రిజర్వేషన్ చట్టాలను పాట్నా హైకోర్టు రద్దు చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వం తరపు న్యాయవాది మనీశ్ సింగ్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల కోటాను 50శాతం నుంచి 65శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని కోర్టు తీర్పును వెలువరించిన విషయం తెలిసిందే. అయితే, రిజర్వేషన్లపై ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఎన్‌డీఏ కూటమికి బిహార్‌లో రిజర్వేషన్లను పెంచడం ఇష్టం లేదని ప్రతిపక్షాలు ఆరోపించాయి. రిజర్వేషన్లతో బీజేపీ ఆడుకోవాలని చూస్తుందని ఆర్‌జేడీ నేత, మాజీ డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్ విమర్శించారు. బీజేపీ రిజర్వేషన్లకు వ్యతిరేకమని ఎన్నికల సమయంలో చెప్పామన్నారు. విపక్షాల ఈ ఆరోపణల మధ్య ఎన్డీయే ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. జూన్ 20న 65శాతం రిజర్వేషన్లు కల్పించే చట్టాన్ని పాట్నా హైకోర్టు రద్దు చేసింది. రిజర్వేషన్ల పెంపు రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాలతో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులకు విద్యాసంస్థలు, ప్రభుత్వ ఉద్యోగాలలో 65శాతం రిజర్వేషన్లు నిలిచిపోయాయి. ఇకపై గతంలో మాదిరిగానే 50శాతం రిజర్వేషన్లు అమలు కానున్నాయి. ఎన్డీఏ కూటమిలోని ప్రభుత్వం రిజర్వేషన్లు 65శాతం పెంచగా.. ఆర్థికంగా బలహీన వర్గాలకు ఇచ్చిన 10శాతం రిజర్వేషన్లు కలిపితే మొత్తం 75శాతానికి పెరగనున్నది. రిజర్వేషన్లను అమలులోకి తీసుకువస్తూ 2013 నవంబర్ 21న ప్రభుత్వం గెజిట్‌ను ప్రచురించింది. ఆ తర్వాత పలువురు రిజర్వేషన్లను హైకోర్టులో సవాల్ చేయగా.. రద్దు చేస్తూ ఆదేశాలు ఇచ్చింది.



# దీక్ష విరమించిన మోతీలాల్

- అనారోగ్యంతో విరమణ
- నిరుద్యోగుల పక్షాన గత 9 రోజుల దీక్ష
- 9 రోజుల దీక్షలో ఒక్క ఉద్యోగం పెరగలేదు
- నేటి నుంచి ప్రత్యక్ష పద్ధతిలో నిరసనలు కొనసాగిస్తా
- డిమాండ్లు నెరవేర్చేవరకూ వెనక్కి తగ్గను
- మోతీలాల్ నాయక్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

నిరుద్యోగుల డిమాండ్ల సాధన కోసం 9 రోజులుగా గాంధీ ఆసుపత్రిలో దీక్ష చేసిన మోతీలాల్ ఎట్టకేలకు నిరాహార దీక్ష విరమించారు. తనకు మద్దతు తెలిపిన వారందరికీ పేరుపేరుగా ధన్యవాదాలు తెలిపారు. బుధవారం నుంచి ప్రత్యక్ష పద్ధతిలో నిరసనలు కొనసాగిస్తామని వెల్లడించారు. ప్రభుత్వం తమ డిమాండ్లు నెరవేర్చేవరకూ వెనక్కి తగ్గబోమని స్పష్టం చేశారు. నిరుద్యోగుల డిమాండ్ల కోసం గత తొమ్మిది రోజులుగా దీక్ష చేస్తున్నానట్లు మోతీలాల్ వెల్లడించారు. తొమ్మిది రోజుల దీక్షలో ఒక్క ఉద్యోగం పెరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్న పానీయాలు లేకుండా ఆమరణ దీక్ష చేస్తున్నట్లు పేర్కొన్నారు. తన ఆరోగ్యం సరిలేకపోవడంతో దీక్షను విరమిస్తున్నట్లు ప్రకటించారు. దీక్ష చేయడం వల్ల కిడ్నీ, లివర్లు పనిచేయని పరిస్థితికి వచ్చిందని తెలిపారు. కొత్త ప్రభుత్వం రాగానే తమ డిమాండ్లు పరిష్కరిస్తామన్నారని, కానీ అధికారంలోకి వచ్చాక నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గ్రూపు 1 1:100 శాతం చేయాలని మోతీలాల్ డిమాండ్ చేశారు. గ్రూపు 2, గ్రూపు 3 ఉద్యోగాలు పెంచాలన్నారు. డీఎస్సీ రద్దుచేసి మెగా డీఎస్సీ ప్రకటించాలని కోరారు. బుధవారం నుంచి ఉద్యోగాల కోసం నిరుద్యోగులంతా తీవ్ర పోరాటం చేస్తామని హెచ్చరించారు. 50 వేలు ఉద్యోగాలు ఇచ్చే వరకు ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని తెలిపారు. ఉద్యోగాలు జారీచేస్తూ ప్రభుత్వం జీవోలు ఇచ్చేవరకు ఉద్యమిస్తామని స్పష్టం చేశారు.

# 213 మంది ఖైదీలకు విముక్తి

**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వాల మార్గదర్శకాలను అనుసరించి ఖైదీల ముందస్తు విడుదలకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఖైదీల కుటుంబం చేసుకున్న ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలించిన అధికారులు, అర్హులైన ఖైదీల వివరాలను హైలెవల్ కమిటీకి సమర్పించారు. హై లెవల్ కమిటీ విడుదలకు అర్హులైన ఖైదీల జాబితాను క్యాబినెట్ ముందు ఉంచింది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మంత్రివర్గం ఆ ఖైదీల విడుదలకు నిర్ణయం తీసుకుని ఆమోదముద్ర వేసింది. విడుదలకు నిర్ణయించిన ఖైదీల జాబితాకు గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఆమోద ముద్ర వేశారు. సీఎం రేవంత్ రెడ్డి సోమవారం నాడు గవర్నర్ ను కలిసి ఈ విషయంపై చర్చించి, ఖైదీల జాబితా అందజేశారు. గవర్నర్ ఆమోద ముద్ర వేయడంతో ఖైదీల ముందస్తు విడుదలకు తెలంగాణ ప్రభుత్వం మంగళవారం (జులై 2న) ఉత్తర్వులు జారీ చేసింది. వీటి ప్రకారం 213 మంది ఖైదీలు చర్లపల్లి జైలు నుంచి బుధవారం జులై 3న విడుదల కానున్నారు. విడుదల



కానున్న ఖైదీలలో 205 మంది యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్న వారు, 8 మంది తక్కువ కాలం శిక్షపడిన వారు ఉన్నారు. ఖైదీలకు జైలులో వివిధ వృత్తులకు సంబంధించిన నైపుణ్యం తెచ్చుకునేందుకు శిక్షణలు ఇచ్చారు. మంచి ప్రవర్తన ద్వారా సమాజంలో తిరిగి అందరికీ కలిసిపోవడానికి వారందరికీ కౌన్సెలింగ్ ఇప్పించారు.

# సినిమా పెద్దలకు సామాజిక బాధ్యత ఉండాలి

**మొదటిపేజీ తరువాయి**

సెక్యూరిటీ బ్యూరో వాహనాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. తెలుగు సినీ పరిశ్రమ సైబర్ నేరాలు, డ్రగ్స్ కట్టడిపై అవగాహన కల్పించాలని.. దీనికి సంబంధించిన వీడియోలను థియేటర్లలో కచ్చితంగా ప్రదర్శించాలన్నారు. అలా ప్రదర్శించిన థియేటర్లకే భవిష్యత్తులో అనుమతులు జారీ చేస్తామని స్పష్టం చేశారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం రోజు ప్రముఖ సినీనటుడు, మెగాస్టార్ చిరంజీవి ముందుకొచ్చి ఓ వీడియోను రికార్డు చేసి పంపించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# మళ్ళీ మనమే గెలుస్తాం

**మొదటిపేజీ తరువాయి**

కేసీఆర్ అన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపించిందని పేర్కొన్నారు. పార్టీ నాయకులను సృష్టిస్తుంది కాని నాయకులు పార్టీని సృష్టించరని, మంచి యువ నాయకత్వాన్ని తయారు చేస్తామని పేర్కొన్నారు. అత్యున్నత పదవులు అనుభవించి పార్టీని వీడుతున్న వారిని 'నాలుగు రోజులు పదవులు లేకపోతే ఉండలేరా..?' అని ప్రజలే అసహ్యించుకుంటున్నారని చెప్పారు. రాజకీయాల్లో ఉన్న వాళ్లకు సౌజన్యం, గాంభీర్యం ఉండాలని.. అలా కాకుండా కొందరు కేసీఆర్ ఆనవాళ్లను చెడిపేస్తామంటున్నారని, కేసీఆర్ తెలంగాణ తెచ్చిండు కాబట్టి మరి దాన్నే చెడిపేస్తరా అని ఆయన ప్రశ్నించారు.తాము అధికారంలోకి వచ్చినంక గతంలో వైఎస్ అమలు చేసిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాలను పేర్లు మార్చకుండా ఇంకా బాగా అమలు చేశామని గుర్తుచేశారు. తెలంగాణ వచ్చే నాటికి చెట్టుకొకడు పుట్టకొకడు అయ్యిండనే బాధతో వ్యవసాయాన్ని స్థిరీకరణ చెయ్యాలని రైతుబంధు పథకాన్ని అద్భుతంగా రైతులందరికీ అందించామన్నారు. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం రకరకాల కారణాలతో అసలు ఆ పథకానికే ఎగనామం పెట్టే ప్రయత్నం చేస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. రైతులు ఏడాది పొడవునా పంటలను సాగు చేస్తూనే ఉంటారని, సాగు లెక్కలు ఇతరత్రా కారణాలు చూపుతూ రైతుబంధును అమలు చేస్తే అవినీతి మొదలైతదని అన్నారు. మళ్ళీ బీఆర్ఎస్ పార్టీనే అధికా



రంలోకి వస్తుందని కొంచెం సమన్వయంతో ఓపిక పట్టాలని కోరారు. మరో రెండేళ్లలో నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ జరిగే అవకాశం ఉందని, తెలంగాణలో నియోజకవర్గాల సంఖ్య 160 వరకు పెరగొచ్చని కేసీఆర్ అన్నారు. మహిళలకు కూడా ఎక్కువ అవకాశాలు వస్తాయన్నారు. తెలంగాణ పునర్నిర్మాణం ఇంకా జరగాల్సి ఉన్నదని, ఈసారి బీఆర్ఎస్ తరపున ఎవరికి బీ ఫామ్ దక్కితే వాళ్లదే విజయమని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కొంచెం కష్టపడితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. పార్టీ అన్ని స్థాయిల్లోని కమిటీల ఏర్పాటు ప్రక్రియను త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. సోషల్ మీడియాను కూడా పటిష్టంగా తయారు చేస్తామన్నారు. బంగ్లాదేశ్‌లో హష్మీ అనే ఒక ప్రొఫెసర్ పేద మహిళల కోసం 71 వేల పొదుపు సంఘాలను ఏర్పాటు చేసి వారిని ఆదుకున్న విధానం గురించి, జీరో పొల్యూషన్ నగరాల్లో అక్కడి మేయర్లు ప్రజల్లో మమేకమైన విధానం గురించి కేసీఆర్ వివరించారు.



# రాహుల్ గాంధీవి పిల్ల చేష్టలు

**మొదటిపేజీ తరువాయి**

గాంధీపైనా కూడా ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

**రాహుల్ గాంధీవి పిల్లచేష్టలు**

''ఈ సభలో చిన్నపిల్లల చేష్టలు చూస్తున్నాం. రాహుల్ గాంధీ పిల్ల చేష్టలు చాలాసార్లు బయటపడ్డాయి. ఆయన కన్నుకొడతారు.. ఆలింగనం చేసుకుంటారు. రాహుల్ గాంధీ సానుభూతి పొందేందుకు ఆడిన పిల్లాడి డ్రామాలు అందరూ చూశారు. రాహుల్ చెప్పేవి అన్నీ అబద్ధాలు అని తేలిపోయాయి. సభా మర్యాదలను కూడా తగ్గించేలా వారు వ్యవహరించడం చూస్తున్నారు. రాహుల్ గాంధీ చెప్పినట్లుగా నిన్న బ్యాంకు ఖాతాల్లో డబ్బులు పడ్డాయేమో అని అందరూ చూసుకున్నారు. ఆ పార్టీ చెప్పే అబద్ధాలు కాంగ్రెస్ కు మరింత నష్టం కలిగిస్తాయి.

దళిత, ఓబీసీ వ్యతిరేక వైఖరి వల్లే అంబేడ్కర్, నెహ్రూ కేబినెట్ నుంచి వైదొలిగారు. హిందువులది హింసాత్మక వైఖరి అంటారా? ఇదేనా మీ సంస్కారం. హిందువులపై రాహుల్ గాంధీ చేసిన ఈ వ్యాఖ్యలు దేశ ప్రజలు ఎన్నో ఏళ్ల వరకు మర్చిపోరు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంస్కారం ఇదేనా? ఆయన మాటలు క్షమించరానివి. హిందువులపై నిందలు వేయడం ఫ్యాషన్ అయిపోయింది. దీన్ని సహించేది లేదు. హిందువులు అప్రమత్తంగా ఉండాలి. ఈశ్వరుడి రూపం దర్శనం కోసం.. సభలో ప్రదర్శన కోసం కాదు. ఇండి కూటమి నేతలు హిందూ ఉగ్రవాదం అంటూ ప్రచారం చేస్తున్నారు'' అని మోదీ మాట్లాడారు.

**రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు ఇవీ**

జూలై 1న లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ తొలిసారిగా సుదీర్ఘంగా దాదాపు గంట 40 నిమిషాల పాటు మాట్లాడారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ హిందువులపై కీలక వ్యాఖ్యలు చేశారు. సభలోకి ఆయన శివుడి ఫోటోను తేవడం.. దాన్ని ప్రదర్శించడంతో స్పీకర్ అభ్యంతరం తెలిపారు. బీజేపీ ప్రభుత్వం హిందూమతం పేరు చెప్పి అందరినీ భయపెడుతోందని రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఇంకొంత మంది తమను తాము హిందువులుగా ప్రచారం చేసుకుంటూ మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారని విమర్శించారు.

అలాంటి వారు అసలు హిందువులే కారని రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేశారు. అలా రాహుల్ ప్రసంగం సాగుతుండగానే.. కేంద్ర మంత్రులు, అధికార పక్ష ఎంపీలు తీవ్రంగా అభ్యంతరం తెలిపారు. మరోవైపు, ప్రధాని మోదీ కూడా రెండుసార్లు రాహుల్ ప్రసంగాన్ని అడ్డుకునే యత్నం చేశారు. హిందువులంతా హింసావాదులే అన్నట్టుగా రాహుల్ మాట్లాడడం చాలా తీవ్రంగా పరిగణించాల్సిన విషయమని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు.



# నీట్ నిర్వహణ రాష్ట్రాలకే ఇవ్వాలి

- కేంద్రానికి రేవంత్ రెడ్డి లేఖ రాయాలి
- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో 10% రిజర్వేషన్లు కల్పించాలి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి,పుట్ట లక్ష్మణ్

**విశాల భారతి,హైదరాబాద్:**

దేశంలో పేపర్ లీకేజి జరిగిన నీట్ పరీక్షను రద్దు చేయాలని, రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బ తీసే నీట్ పరీక్ష రద్దు కై, రాష్ట్రాలను సంప్రదించకుండా తీసుకు వచ్చిన నూతన జాతీయ విద్యావిధానం 2020 ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ లో తీర్మానం చేయాలని, నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్రాలకే అప్పగించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని మణికంఠ రెడ్డి ,పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. దేశంలో నీట్ ,నెట్ పరీక్ష పేపర్ లీకేజి జరిగి 24 లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మే 5వ తేదిన పరీక్ష నిర్వహణకు ఒక రోజు ముందే హర్యానా ,బీహార్ లో పేపర్ లీకేజి లు జరిగి, జీరాక్స్ సెంటర్లలో పేపర్ లో దొరికయని ,బీహార్ లో ఒకే సెంటర్ లో ఆరుగురు విద్యార్థులకు 720కి 720 మార్కులు వచ్చాయని అన్నారు. కేవలం బీహార్ పాలిత రాష్ట్రాల్లోనే లీకేజి లు అవకతవకలు జరిగాయని తెలంగాణ లో కొన్ని ప్రాంతాల్లో ప్రశ్న పత్రం తప్పులుగా ఆలస్యంగా ఇచ్చారని, జూన్ 14న ఫలితాలు విడుదల కావాల్సి ఉన్నా జూన్ 4న ఎన్నికల ఫలితాల రోజు హడావుడిగా నీట్ ఫలితాలు విడుదల చేశారని తెలిపారు. బీజేపీ 10ఏండ్ల పాలనలో 70 పైన లీకేజి లు జరిగాయని పరీక్షలు సక్రమంగా నిర్వహించలేని మోడీ దేశాన్ని ఎలా పలిస్తాడని వెంటనే మోడీ ప్రధాని పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఎన్టిఎ అధికారుల నిర్లక్ష్యం మూలంగా పేపర్ లీకేజి లు అవకతవకలు జరిగి 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలు రొడ్డునపడ్డాయని, ఇప్పటికీ మోడీ స్పందించకుండా మౌనంగా ఉండటం సరికాదని ,కేంద్ర విద్యాశాఖ మంత్రి సిబిఐ విచారణ అంటున్నారని కానీ సిబిఐ పై ఎవరికి నమ్మకం లేదని సుప్రీం కోర్టు జడ్జి చేత విచారణ జరిపించి లీకేజీ జరిగిన నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ నీటి పరీక్ష నిర్వహించాలి అని పేర్కొన్నారు., నూతన జాతీయ విద్యా విధానం 2020 పూర్తిగా లోపాల పుట్టఅని ఈ జాతీయ విద్యా విధానం ద్వారా విద్య మొత్తం ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయికరణ అవుతుందని రాష్ట్రాలతో ఎలాంటి సంప్రదింపులు చేయకుండానే కేంద్ర నూతన జాతీయ విద్యా విధానం తీసుకొచ్చిందని రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ ఒంటెద్దు పోకడలతో బిజెపి NEPనీ తీసుకువచ్చిందని ,తమిళనాడు రాష్ట్రం ఇప్పటికే నీట్ కి ,NEP వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేసిందని తెలంగాణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నీట్ కి, NEP కి వ్యతిరేకంగా తీర్మానం చేసి, నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్రాలకు ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాయాలని, నీట్ పరీక్ష మళ్ళీ నిర్వహణ జరిగే వరకు నీట్ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉండాలని మణికంఠ రెడ్డి ,పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు



## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

■ ఎంపిటిసిలకు సత్కారం

**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఆర్మూర్ మహేష్ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ఈ సమావేశానికి జెడ్పీటీసీ చౌట్ పల్లి రవి, జడ్పీ కోఆప్షన్ మెంబెర్ మొయిజ్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, మండల శాఖ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మండలంలోని పలు అంశాలపై నివేదికలు సమర్పించారు. ఎంపిటిసిల పదవి కాలం సమీపిస్తుండం, ఇదే చివరి సమావేశం కావడంతో గత ఐదు సంవత్సరాలలో జరిగిన అనుభవాలను సమావేశంలో ఎంపిటిసిలు పంచుకున్నారు. అనంతరం ఎంపిపి ఆర్మూర్ మహేష్ మాట్లాడుతూ తాను ఎంపిపి కావడానికి సహకరించిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి,తోటి ఎంపిటిసిలకు కృతజ్ఞతలు తెలిపారు. కరోనా సమయంలో ఎమ్మెల్యే వేముల చేసిన సేవలను, ఎంపిటిసిల కృషిని ఆయన గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ఎంపిటిసిలు ఉన్నత పదవులలో ఉండాలని అన్నారు. జడ్పీటిసి చౌట్ పల్లి రవి మాట్లాడుతూ పదవి కాలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో పాలుపంచుకున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఎంపీడీవో సంతోష్ కుమార్ మాట్లాడుతూ పదవి కాలం ముగిసిన కూడా ఎల్లవేళలా మా కార్యాలయం నుండి, మండల స్థాయి సిబ్బంది నుండి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ నెలలో ఎంపిటిసిల పదవికాలం ముగియనునడంతో వారిని మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గంగా మోహన్, ఏపీవో నర్సయ్య, డిప్యూటీ ఇంజనీర్ రాజేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.





## మారుమూల గ్రామాలభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం

■ జడ్సీ చైర్పర్సన్ తీగల అనితారెడ్డి, ఎమ్మెల్యే పట్నం మహేందర్ రెడ్డి

**షాబాద్ ,విశాలభారతి:** షాబాద్ మారుమూల గ్రామాలభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని జడ్పీ చైర్పర్సన్ తీగల అనితారెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే పట్నం మహేందర్రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని వెంకమ్మగూడ, ఊబ్బగుంట గ్రామాల్లో చేవెళ్ల ఎమెమ్మే కాలె యాదయ్య, షాబాద్ జెడ్పీటీసీ పట్నం అవినాన్రెడ్డిలతో కలిసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రైజేసీలు, సీసీ రోడ్లు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు అందించడం జరిగిందన్నారు. ప్రజలకు ఎన్నికలల్లో ఇచ్చిన హామీలు దశలవారిగా అమలు చేసిన్నట్లు తెలిపారు. హైదరాబాద్ నగరంతో పాటు శంషాబాద్ ఎయిర్ పోర్కు దగ్గర్లో ఉన్న షాబాద్ మండలంతో నాటు చేవెళ్ల నియోజకవర్గం రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చెందనున్నట్లు తెలివారు. ప్రభుత్వ సహకారంతో హైరాబాద్, చందనవెల్లి సీతారంపూర్ ప్రాంతాల్లో పెద్ద పెద్ద పరిశ్రమలు తీసుకువచ్చి స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఇప్పటికి పరిశ్రమలకు భూములు ఇచ్చిన చందనవెల్లి హైతాబాద్, సోలిపేట్, సీతదారాంపూర్ గ్రామాల రైతులకు ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు తమవంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం నుంచి అత్యధికంగా నిధులు తీసుకువచ్చి గ్రామాలన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ గత పవేళ వీఆర్ ఎస్ పాలనలో దేవెళ్ల నియోజకవర్గాన్నికి అత్యధికంగా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసిన్నట్లు తెలిపారు. షాబాద్భూములు ఇచ్చిన చందనవెల్లి, హైతాబాద్, సోలీపేట్, సీతదారాంపూర్ గ్రామాల రైతులకు ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు తమవంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం నుంచి. అత్యధికంగా నిధులు తీసుకువచ్చి గ్రామాలన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ.. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దేవెళ్ల నియోజకవర్గాన్నికి అత్యధికంగా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసిన్నట్లు తెలిపారు. షాబాద్ మండలంలో కంపెనీలు తీసుకువచ్చి పారిశ్రామిక వాడగా ఏర్పాటు చేసిన్నట్లు వివరించారు. అదే విధంగా నియోజకవర్గంలోని ఈసీ, మూసీ వాగులపై వంతెన నిర్మానం నేపట్టిన్నట్లు వివరించారు. గ్రామాల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్ని అమలు చేసేందుకు కృషి చేస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుత్తి సునీత, మాజీ సర్పంబు మద్దూరు శంకుతల, నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ పాండు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నక్కు శ్రీనివాస్ గౌడ్, పిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సర్పింగ్గావు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేబర్ మండలతో ఇన్ సభ్యుడు బాంద్వాషా, మాజీ సర్పంగులు ప్రభాకర్రెడ్డి, కృష్ణగౌడ్, ఈదుల కృష్ణ గౌక్, రమేష్ యాదవ్, కుమ్మరి దర్శన్, మల్లేష్, గణేష్ గౌర్, నాయకులు రామస్వామి చెన్నయ్య, కూర వెంకటయ్య, నేరం. నర్సింహులు, సుదర్శన్, అవిలాష్ గౌడ్, నరేందర్, టౌజయ్య, గ్రామస్తులు తదితరులున్నారు.



## పారిశుద్ధ్య పనుల పరిశీలన

■ ఎంపిడిఓ సంతోష్ కుమార్

**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం బాబాపూర్ గ్రామాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ సందర్శించారు. ఇందులో భాగంగా గ్రామంలోని హరిత హారం నర్సరీని సందర్శించి, పారిశుద్ధ్యం పనులను పర్యవేక్షించారు. వర్షాకాలం ప్రారంభమైన సందర్భంగా రోగాలను నివారించడానికి నిల్వ ఉన్న నీటిని తొలగించాలని, మురికి కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, క్రమం తప్పకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లాలని పంచాయతీ కార్యదర్శిని, గ్రామ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, ఉపాధి హామీ సిబ్బంది మధు, తదితరులు పాల్గొన్నారు.

## వాకిటి శ్రీహరి ముదిరాజుకు మంత్రి పదవి ఇవ్వాలి

■ బొక్కల శ్రీనివాస్ ముదిరాజ్



**కల్వకుర్తి, విశాలభారతి** రాష్ట్ర మంత్రి వర్గంలో ముదిరాజ్‌లకు అవకాశం కల్పించాలని నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండల ముదిరాజ్ యువజన అధ్యక్షుడు బొక్కల శ్రీనివాస్ ముదిరాజ్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బొక్కల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణలో 62 లక్షల జనాభా ఉన్న ముదిరాజ్ లకు రాష్ట్ర మంత్రి వర్గంలో సముచిత స్థానం కల్పించాలని, 10 వేల కోట్లతో ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీసీడీ నుంచి బీసీఏలోకి మారుస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మత్స్యకారులకు బోట్లు, తెడ్డు, వాహనాలు, మత్స్య పరిశ్రమ సంఘాల అభివృద్ధికి ప్రతి బడ్జెట్ లో రూ.5000 కోట్లు కేటాయించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా పని చేసిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ కి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు.



## నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**ఆలేరు, విశాలభారతి:** మండలం కేంద్రంలో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో నిరుద్యోగుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ మంగళవారం రోజున స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని తీవ్రమైన నిరుద్యోగుల సమస్యలు ఉన్నాయని తక్షణమే ప్రభుత్వం సమస్య ను పరిష్కరించాలని, గ్రూప్ వన్ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని ప్రకారం 1:100 ప్రకారం మెయిన్ ఎగ్జామ్ కి అభ్యర్థులను అర్హత పెంచాలని అలాగే గ్రూప్ 2,3 పోస్టులను పెంచి నోటిఫికేషన్ వేయ్యాలని ప్రభుత్వ విడుదల చేసిన డీఎస్సీ పరీక్షల తేదీలను వాయిదా వేసి మెగా డీఎస్సి ని ప్రకటించాలని మహిళా అభ్యర్థులకు 33 శాతం రిజర్వేషన్ను కేటాయించాలని వెంటనే జాబ్ క్యాలెండర్లను విడుదల చేయాలని బీజేవైయం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్ ఉపాధ్యక్షులు కంతుల శంకర్ టౌన్ అధ్యక్షులు భోగి శివ జిల్లా అధికార ప్రతినిధి తేరాల శంకర్, బిజెపి నాయకులు టౌన్ అధ్యక్షులు నందగంగేష్ ఓబిసి మోర్చాజిల్లా కార్యదర్శి కామిటీ కారి కృష్ణ, బిజెపి టౌన్ సెక్రెటరీ కళ్లెం రాజు,వడ్డేమాన్ నరేందర్, ద్వారపు రమణ, శక్తికేంద్రం ఇంచార్జ్ అధ్యక్షులు వడ్డమాని కిషన్, బూత్ అధ్యక్షులు సదానందం పాల్గొన్నారు



## భీమ్‌గల్ సిఐని కలిసిన బిజెపి నాయకులు

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ సిఐ పులిగిల్ల నవీన్ కుమార్ ను భీమ్‌గల్ బిజెపి నాయకులు కలిశారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా అధికార ప్రతినిధి నాగార్జున్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు కొట్టాల అశోక్ ఆధ్వర్యంలో ఇటీవలే భీమ్‌గల్ సిఐగా నియమితులైన నవీన్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా పార్లమెంట్ ఐటీ కన్వీనర్ కట్లె లింగం, జిల్లా కో కన్వీనర్ దినేష్ పురస్తు, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి నవతెజ్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు నికేష్,
బాబానగర్ మాజీ సర్పంచ్ నాగుల భూమన్న తదితరులు పాల్గొన్నారు.



## ఆలయంలో ఏకాదశి లక్ష పుష్పార్చన

**ఆలేరు. విశాలభారతి:** ఏకాదశి పర్వదినాన్నిపురస్కరించుకుని యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ ఆలయంలో స్వామి అమ్మవారులకు ఘనంగా లక్ష పుష్పార్చన పూజలు ఆలయ అర్చకులు సుమారు గంట పాటు,ప్రధాన ఆలయంలోని ప్రధాన ఆలయ ముఖమండపంలో లక్ష పుష్పార్చన పూజలు, పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం చేపట్టారు. ఆలయ అర్చకులు వేదపండితుల,వేద మంత్రోచ్ఛారణ చేత,సన్నాయి మేళం నడుమ ఆలయ సంప్రదాయం ప్రకారం ఈ ఉత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. లక్ష పుష్పార్చన పూజల్లో పాల్గొన్న భక్తులకు, విశిష్టతను తెలియజేశారు. యాదాద్రి ఆలయ సన్నిధిలో భక్తులరద్దీ తక్కువగా ఉంది.భక్తులు లేక పోవడంతో పరిసరాలలో సందడి తగ్గింది. ఆలయంలో వివిధ ఆర్జితపూజల్లో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు.



## అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వ విప్

■ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**ఆలేరు, విశాలభారతి:** తుర్కపల్లి మండలంలో పలు గ్రామాల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో రైతు భరోసా పై నిర్వహించిన ప్రత్యేక సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్నారు. తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామంలో కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తుర్కపల్లి మండల కేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్మించబోయే వ్యాపార సముదాయాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విశ్రాంతి షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మండలంలోని జగ్గయ్య తండాలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత వాసాలమర్రి గ్రామంలో కమ్యూనిటీ హాల్ భవనం మల్టీపర్పస్ భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ఏ రైతు ఇబ్బంది పడకుండా నిజమైన వ్యవసాయం చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇస్తామన్నారు. కొండలు, గుట్టలు, వెంచర్ లు ఉన్నవారికి రైతు భరోసా రాదన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పలుగుల నవీన్,శంకర్ నాయక్, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.





## కీర్తిరత్న అవార్డు అందుకున్న సుంకరి ఆనంద్ పద్మ

**శాలిగౌరారం,విశాలభారతి:** నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం ఆకారం గ్రామానికి చెందిన సామాజిక సేవకులు, సేవారత్న సుంకరి ఆనంద్‌పద్మ లకు మలేషియా లోని తెలుగు అకాడమీ సుందర ప్రాంగణంలో ఉగాది కీర్తిరత్న అవార్డు ను అందజేసి ఘనంగా సన్మానించారు. సుంకరి ఆనంద్ అనాథలైన మానసిక వికలాంగులను గుర్తించి పునరావాసం కేంద్రంలో చేర్పించి మరో జన్మనిచ్చారని తెలుగు అసోసియేషన్ ఆఫ్ మలేషియా అధ్యక్షులు డాక్టర్ ప్రతాప్ అన్నారు. ఈ సందర్భంగా మహిళా అధ్యక్షురాలు కౌశీల్య జువల్, పెడరేషన్ అసోసియేషన్ అంతర్జాతీయ అధ్యక్షులు ఎంజేఆర్ వరప్రసాద్, టీఏఎం పూర్వ అధ్యక్షులు అశోక్ కుమార్, బూరెడ్డి మోహన్ రెడ్డి తదితరులు అవార్డును అందుకున్న ఆనంద్ పద్మ లను ప్రసశంసించారు.



## అంగన్వాడీ కేంద్రాల్లో మెరుగైన సేవాలందాలి

■ అధికారులు నిబద్ధతతో విధులు నిర్వహించాలి

■ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, విశాలభారతి:** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆదిశగా మహిళా శిశు సంక్షేమ అధికారులు తమవంతు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో మహిళా శిశు వికలాంగుల, వయోవృద్ధుల శాఖ పై జిల్లా అధికారి, సంబంధిత సిడిపివోలు ,సఖి సెంటర్ సిబ్బంది, ఐసీపీస్, బి ఆర్ బి కోఆర్డినేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో పిల్లలకు, గర్భిణీ అలాగే బాలింతలకు అందిస్తున్న సేవలు గురించి తెలుసుకున్నారు. జిల్లాలోని మహిళలకు సంబంధించిన సఖి సెంటర్ , మహిళా సాధికారత కేంద్రం, బాలరక్ష, వికలాంగుల వయోవృద్ధుల విభాగాలపై సమీక్ష నిర్వహించారు. మహిళ సాధికారత, సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అలాగే అధికారులు పూర్తి బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వి.వెంకటరమణ, సిడిపిఓలు,పారిజాత, కిరణ్మయి, శ్రీవాణి,రూప,హేమదేవి, శ్రీజ, డిసిపివో రవి,ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ వినోద్ కుమార్, సఖి అడ్మిన్ హేమలత, సంకల్ప జిల్లా కోఆర్డినేటర్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి గాయాలు

**ఆలేరు, విశాలభారతి:** తూర్పు గూడెం గ్రామానికి చెందిన బండి రాజు గౌడ్ వయసు (29) గీత వృత్తి పై ఆధార పడి తాళ్లు గీసుకుంటూ కళ్లు తీసి అమ్ముకుని జీవనంసాగిస్తూ ఉంటాడు. దీనిలో భాగంగానే మంగళవారం ఉదయం తాళ్లు ఎక్కుతుండగా తాటి చెట్టు పై నుండి జారి పడటం తో తీవ్ర రక్తస్రావం అవడంతో హుటా హుటిన ఆలేరు గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకువచ్చి చికిత్స నిర్వహించారు. ప్రమాదవార్త తెలుసుకున్న గౌడజనహక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) నాయకులు గుండ్ల పల్లి వెంకటేష్ హాస్పిటల్ కి వెళ్లి రాజు గౌడ్ ను పరామర్శించారు. నిరుపేద అయిన రాజు కుటుంబాన్ని కాంగ్రెస్ గవర్నమెంట్ అన్ని విధాల ఆదుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాలి

■ బి ఆర్ యస్ యువజన నాయకులు పెరుమాళ్ళ సతీష్



**పాలకీడు, విశాలభారతి:** మండల కేంద్రంలోని ఎల్లాపురం గ్రామంలో బి ఆర్ యస్ యూత్ లీడర్ పెరుమాళ్ళ సతీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు నిరుద్యోగులకు డీఎస్సీ పోస్టు పెంచుతా,గ్రూప్ 2 పోస్టు పెంచుతా, గ్రూప్ 3 పోస్టు పెంచుతా, జీవో 46 నీ రద్దు చేస్తా అని అనేక అబద్ధపు హామీలు ఇచ్చి నిరుద్యోగులతోని వాళ్ల తల్లిదండ్రులతోని ఓట్లు వేయించుకుని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆ నిరుద్యోగులను పటించుకోకుండా రేవంత్ రెడ్డి చాలా పెద్ద మోసం చేస్తున్నాడు అని బి ఆర్ యస్ పార్టీ యువజన రాష్ట్ర నాయకులు పెరుమళ్ల సతీష్ అన్నారు.



# ఎమ్మార్పీఎస్ రజతోత్సవ కరపత్రాల ఆవిష్కరణ

**చిట్యాల, విశాలభారతి:** ఈనెల 7న రవీంద్రభారతిలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆధ్వర్యంలో జరగబోయే మాదిగ ఉపకులాల దండోరా రజితోత్సవాల కరపత్రాలను మంగళవారం నాడు చిట్యాల పట్టణంలో ఎమ్మార్పీఎస్ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి పోలేపల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ సంఘం ఏర్పాటయి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రజితోత్సవాలను అటహాసంగా నిర్వహించడం జరుగుతుంది. మాదిగ ఏబిసిడి ఉద్యమకారులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో పిల్లి నగేష్ భరాల వెంకన్న జిట్టా స్వామి జిట్టా సైదులు తదితరులు పాల్గొన్నారు.




# కంటి అద్దాలు పంపిణీ చేసిన డిసిసిబి వైస్ చైర్మన్

**చిట్యాల, విశాలభారతి:** గుండ్రాంపల్లి గ్రామంలో ఏసిరెడ్డి శ్రీరామ్ రెడ్డి,ఏసిరెడ్డి కృపాకర్ రెడ్డి జ్ఞాపకార్థం గత కొద్ది రోజుల క్రితం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి వచ్చి కంటి శస్త్ర చికిత్స చేయించుకున్న వృద్ధులకు మంగళవారం నాడు గుండ్రాంపల్లి రైతు వేదికలో మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి చేతుల మీదుగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ దోర్నాల రామచంద్రం, నాయకులు దుబ్బ కుమార స్వామి, బత్తుల సత్తయ్య గౌడ్,గోపగోని నరసింహ గౌడ్,బుస్సు శ్రీనివాస్, బొబ్బలి చంద్రారెడ్డి, బత్తుల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలి

- సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపుదాసు సాయికుమార్




**సూర్యాపేట, విశాలభారతి:** మున్సిపాలిటీలో అభివృద్ధి పేరుతో గత ఐదు సంవత్సరాలుగా జరిగిన అవినీతి,అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పట్టణ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట మున్సిపాలిటీలో అభివృద్ధి పేరుతో గత ఐదు సంవత్సరాలలో అవినీతి, అక్రమాలు జరిగాయని, కోట్ల రూపాయలు నిధులు దుర్వినియోగం అయ్యాయని అన్నారు. అవినీతిలో అధికారులు, కాంట్రాక్టర్లు, స్థానిక ప్రజా ప్రతినిధుల హస్తం ఉందన్నారు. మున్సిపాలిటీలో రోజురోజుకు అవినీతి, అక్రమాలు పెరుగుతున్నాయి అన్నారు. పట్టణంలో నూతన రోడ్ల నిర్మాణం లో కోట్లాది రూపాయల అవినీతి జరిగిందన్నారు. మినీ ట్యాంక్ బండ్, బోట్ షికార్,పార్కుల అభివృద్ధి, నర్సరీ, పట్టణ సుందరీ కరుణ పేరుతో కోట్లాది రూపాయలు విచ్చలవిడిగా ఖర్చుచేశారని విమర్శించారు.



# దొడ్డి కొమురయ్య వర్ధంతి
# రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**సూర్యాపేట, విశాలభారతి:** సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఈ నెల 4 న ఖమ్మం నగరంలో భక్తరామదాసు కళాక్షేత్రంలో జరుపుతున్న దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర సదస్సు, ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం సూర్యాపేటలో చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రం నందు పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య పాల్గొని మాట్లాడుతూ విప్లవకారుల ఐక్యతే లక్ష్యంగా రెండు న్యూడెమోక్రసీ పార్టీలు ఉమ్మడిగా జరుపుతున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య వర్ధంతి సభను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, ఐక్యతను కోరుకునే వారందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంలో నైజాం, రజాకార్ల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, దున్నేవానికి భూమి లక్ష్యంగా, సాయుధ పోరాటాన్ని దొడ్డి కొమరయ్య అమరత్వంతో కొనసాగిందని అన్నారు. దేశముఖ్ ,పట్టేల్, పట్వారిలు, జాగిర్దారులు విస్నూరు రామచంద్రారెడ్డి, జన్నారెడ్డి ప్రతాపరెడ్డి లాంటి భూస్వాముల అరాచక పాలనను ఎదిరిస్తూ ప్రజలు సాయిదులుగా తిరుగుబాటు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ కుమార్, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు పుల్లూరు సింహాద్రి, ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డైరీ పాలకవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే

**చిట్యాల, విశాలభారతి:** తాళ్లవెల్లంల గ్రామంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నూతన చైర్మన్ గా ఎన్నికైన బత్తుల వెంకన్న గౌడ్, పాలకవర్గానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శుభాకాంక్షలు తెలిపారు. పాల ఉత్పత్తిని పెంచుతూ డైరీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, పానుగొల్ల బుచ్చి రాములు, గుణగంటి లక్ష్మయ్య, బైరు వెంకన్న, జోగు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రిని ముంచనున్న వరదలు



**భద్రాచలం, విశాలభారతి:** పోలవరం ఎఫెక్ట్ వల్ల వర్షాకాలంలో వరదలు తన్నడం వలన పైనుండి వచ్చే నీరు భద్రాచలాన్ని ముంచేస్తుందని నిపుణులు వివరిస్తున్నారు. సరైన ప్రణాళిక లేకపోవడం వలన భద్రాచలం నీట మునిగే ప్రమాదం పొంచి ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పోలవరం ఎత్తు తగ్గిస్తేనే తప్ప పోలవరం ముంపు బారి నుండి విముక్తి లభిస్తుందని ఇక్కడి ప్రజలు మేధావులు ముక్తకంఠంతో వారి గొంతును వినిపిస్తున్న ఆనాటిఏపీ ప్రభుత్వానికి పట్టనటు వ్యవహరించింది భద్రాచలం ప్రాంతానికి తీరని అన్యాయం చేస్తూ ఈ ప్రాంతాన్ని వరదల్లో ముంచేత్తే విధంగా వారి తీరు ఉంది భారతదేశంలో దక్షిణ అయోధ్యగా పేరు గాంచిన భద్రాచలాన్ని పోలవరం ప్రాజెక్టు వలన ప్రతి వర్షాకాలం వరదల్లో చుట్టుపక్క ల గ్రామాలు కాలనీలు నీట మునిగి ప్రజల అరణ్య రోదన వర్ణాతీతం వర్షాకాలం వస్తుందంటే ప్రజలు భయాందోళనలో ఉన్నారు. ప్రభుత్వాలు కూడా ప్రత్యేకమైన కార్యచరణ చేసి భద్రాచలాన్ని వరదల నుంచి సంపూర్ణంగా కాపాడే విధంగా చర్యలు చేపట్టకపోవడం సోషనీయం ఎడతెరిపి లేని వానల్లో ఈసారి భద్రాచలం ప్రాంతం ఎలా బ్రతుకు సాగించాలని దానిమీద ప్రజలు బిక్కుబిక్కుమంటూ బ్రతుకుతున్నారు ఆంధ్ర తెలంగాణ విభజనకు ముందు పోలవరం ముంపు లేనప్పుడు భద్రాచలం 8 మండలాలతో విశాలమైన భూ విస్తరణ కలిగి ఉన్నప్పుడు భద్రాచలం ఆహ్లాదకరమైన వాతావరణంతో భద్రాచలం డివిజన్ హెడ్ కోటర్గా పరిపాలన సౌలభ్యం ఉండేది కానీ నేడు భద్రాచలాన్ని ముక్కలు చేసి ఒక పట్టణం వరకే పరిమితం చేయటం దారుణమైన అంశం ఆంధ్ర తెలంగాణ ప్రభుత్వాలు పునరాలోచన చేసి భద్రాచలం ప్రాంతాన్ని వరదలు ఉంచకుండా ముంపు నుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. పోలవరం ఎత్తు తగ్గిస్తే భద్రాచలం ప్రాంతం మొత్తం కూడా వరద ముంపు నుండి కాపాడబడుతుందని ఆ దిశగా ఇరు ప్రభుత్వాలు అడుగులు వేసి ఆదివాసి భూభాగాన్ని వరద ముంపు నుండి కాపాడాలని ప్రముఖులు కోరుతున్నారు భద్రాద్రి రాములోరి ప్రఖ్యాతని కాపాడాలని భద్రాచలం ప్రాంతాన్ని వరదలు లేని ప్రాంతంగా మార్చాలని నిపుణులు సూచిస్తున్నారు.



# పల్లె ప్రజలకు శ్రీరామ రక్ష పల్లె ధవాఖానలు

- పల్లె ధవఖానా భవనాన్ని ప్రారంభించిన విప్ బీర్ల

**ఆలేరు, విశాలభారతి:** బొమ్మలరామారం మండలం రామలింగంపల్లి గ్రామంలో పల్లె దవాఖాన భవనాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఈ సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన బీర్ల ఐలయ్యకు అధికారులు, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ప్రారంభించిన అనంతరం వన మహోత్సవం లో భాగంగా మొక్కలు నాటారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు అత్యవసర సమయంలో సరైన వైద్యం అందుతుందని అన్నారు.



# ముంపు ప్రాంతాలను గుర్తించి చర్యలు చేపట్టండి

- రైతులను, పేదలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దు
- సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, విశాలభారతి:** ప్రభుత్వం అందించే పథకాలు అసలైన అర్హులకు చేరేవిధంగా కృషి చేస్తూ నిబద్ధత వివిధ సమస్యలపై వచ్చే రైతులను పేదలను ఇబ్బంది పెట్టకుండా వెంటనే సమస్యలు పరిష్కరించడంతో పాటు ముంపునకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకోవడం, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని, పెండింగ్ లో ధరణి సమస్యలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సమస్యలు వెంటనే పరిష్కరిస్తూ నియోజకవర్గానికి మంచి పేరు తేవాలని ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం ప్రజా భవన్ లో నియోజక వర్గ ఎంపిడిఓ, రెవిన్యూ, మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేసీ పలు నివేదికల పై ఆదేశాలు జారీ చేసారు. గత ఐదు సంవత్సరాలలో వరద ముంపుకు గురైన బూర్గంపాడు అశ్వాపురం పినపాక మణుగూరు ప్రాంతాల వివరాలు వర్షపాత నమోదు ఆ సమయంలో పునరావాస కేంద్రాల వివరాలు అందించాలి. ఇంకా దాని భావం దృష్టిలో పెట్టుకొని కార్యదర్శులు మండలాధికారులు కిందిస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ అప్రమత్తంగా ఉండాలి ప్రాణ నష్టం రానివ్వద్దు. వర్షాకాలం నేపథ్యంలో రోగాలు ప్రబలకుండా పరిశుభ్రతపై దృష్టి సారించి రోడ్లపై నీరు నిలవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డిఆర్డిఏ పిడి విద్యాచందన నియోజకవర్గంలోని అన్ని మండలాల రెవిన్యూ మండల పరిషత్ అధికారులు మణుగూరు మున్సిపాలిటీ కమిషనర్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే

**చిట్యాల, విశాలభారతి:** చినకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వరికుప్పల ఎల్లయ్య మనవడు కుమార్ రోడ్డు ప్రమాదానికి గురై నిమ్స్ ఆసుపత్రిలో చికత్స పొందుతున్నాడు. కుమార్ కుటుంబం అతి బీద పరిస్థితుల్లో ఉండడంతో విషయాన్ని చిన్నకాపర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోయపల్లి వెంకన్న గౌడ్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కి తెలపగా స్పందించిన ఎమ్మెల్యే రెండు లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించి కుటుంబ సభ్యులకు అందజేశారు.



# డిసిఎంఎస్ చైర్మన్ ని సన్మానించిన తీగల గిరిధర్ రెడ్డి

**నూతనకల్, విశాలభారతి:** ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ బొల్లా వెంకట్ రెడ్డిని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి మంగళవారం పుష్ప గుచ్చం అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ వ్యవస్థ ద్వారా ఉన్న అవకాశాలకు తోడ్పాటు కల్పించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ఐదు ఎకరాల వరకే రైతు భరోసా వర్తింపచేయాలి

- సదస్సులో రైతుల అభిప్రాయం

**నడిగూడెం, విశాలభారతి:** ఐదు ఎకరాల లోపు సాగు భూమికే రైతు భరోసా వర్తింపచేయాలని మెజారిటీ రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండలంలోని నడిగూడెం, కాగిత రామచంద్రపురం, తెల్లబెల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ఆధ్వర్యంలో సంఘ సభ్యులకు రైతు భరోసా పై అభిప్రాయ సేకరణ కొరకు ప్రత్యేక మహాజన సభ సదస్సు నిర్వహించారు. సదస్సులో రైతులు మాట్లాడుతూ ఐదు ఎకరాల లోపు సాగు చేస్తున్న భూములకే రైతు భరోసా పథకం వర్తింపచేయాలని రైతులు తమ అభిప్రాయం తెలిపారు. వ్యవసాయేతర భూములకు రైతు భరోసా పథకం వర్తింపచేయరాదన్నారు. రైతుకు పూర్తిస్థాయిలో న్యాయం జరగాలంటే రైతు భరోసాకు బదులుగా మద్దతు ధర కింటాకు 3000 నిర్ణయించి 1000 రూపాయల బోనస్ అమలు చేస్తే బాగుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల చైర్మన్ లు కొల్లు రామారావు, గోసుల రాజేష్, బుర్ర వెంకటేశ్వర్లు, జిల్లా సహకార బ్యాంక్ ఆడిట్ అధికారి శ్రీనివాసు, ఇంచార్జి వ్యవసాయ అధికారి రాజు, రైతులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత

- అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం అందాలి
- త్వరగా ధరణి దరఖాస్తులు పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**నూతనకల్, విశాలభారతి:** విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని ఆదిశగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గుణాత్మకమైన విద్యానందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం నూతనకల్, మండలాల్లో విస్తృతంగా పర్యటించి తనిఖీలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నివారణకు మందులు అందుబాటులో ఉంచాలని, వైద్యులు, సిబ్బంది తప్పక విధులకు హాజరుకావాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్యను పరిశీలించి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి రోగాల బారిన పడకుండా కాపాడాలని ఆశ వర్కర్లకు సూచించారు.ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సంబంధిత విషయాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో డి.పి.ఓ సురేష్ కుమార్, తహశీల్దార్లు శ్రీనివాసరావు, ఆమీన్ సింగ్, జి.పి. కార్యదర్శులు, వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ రమణ కు ఘన నివాళులు

- టియుడబ్ల్యూ జే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల సాని శ్రీనివాసరావు

**సూర్యాపేట, విశాలభారతి:** సమాజ చైతన్యంలో తన వంతు బాధ్యతగా విధులు నిర్వహించిన రిపోర్టర్ రమణ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. సూర్యాపేట మండలం కేటి అన్నారం గ్రామానికి చెందిన మాడుగుల రమణ ఆంధ్రజ్యోతి రిపోర్టర్గా చాలా కాలం పనిచేశారు. కిడ్నీలు చెడిపోయి అనారోగ్యానికి గురై అప్పటి నుంచి ఇంటి వద్దనే ఉంటున్నారు. గత రెండు రోజుల క్రితం అస్వస్థతకు గురి కావడంతో బంధువులు సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా సోమవారం సాయంత్రం మృతి చెందారు. దివంగత మాడుగుల రమణ మృతదేహానికి మంగళవారం రమణ స్వగ్రామం కేటీ అన్నారం గ్రామంలో శ్రద్ధాంజలి ఘటించి సంతాపం వ్యక్తం చేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు. నివాళులు అర్పించిన వారి లో టి యు డబ్ల్యూ జే ఐ జేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మిక్కిలినేని శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు బత్తుల మల్లికార్జున్, కోశాధికారి గుడిపూడి రామకృష్ణతో పాటు పలువురు జర్నలిస్ట్ లు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.



## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**నకిరేకల్, విశాలభారతి:** చిట్యాల పట్టణానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు పాటి నాని రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నకిరేకల్ పట్టణంలో ఎమ్మెల్యే వేముల వీరేశం కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు పాటి నర్సిరెడ్డి, జడల చిన్న మల్లయ్య,కుక్కల మోహన్,సుమన్ యాదవ్, అమరోజు మదన్, కొసనం అశోక్,షేక్ రబ్బాన్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి అవకాశాల కోసం పోరాడుదాం

**సూర్యాపేట, విశాలభారతి:** విప్లవ విద్యార్థి అమర వీరుడు కామ్రేడ్ కోలా శంకర్ వర్ధంతి సభను మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యూ )ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి ఎస్ యూ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ కామ్రేడ్ కోలా శంకర్ అందరికీ విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు దక్కాలని సమ సమాజం రావాలని పోరాడారని అన్నారు. కామ్రేడ్ కోలాశంకర్ ఆశయాలు నేటికీ సజీవంగా ఉన్నాయని, వాటిని సాధించేందుకు విద్యార్థులు పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి,నిరుద్యోగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. నీట్ విద్యార్థులు 24 లక్షల మంది పేపర్ లీకేజీ తో ఆందోళనకు గురవుతుంటే కనీసం స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. నీట్ యూజీ తో పాటు అనేక పరీక్షలను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ప్రకద్బందీగా నిర్వహించలేక పోయిందన్నారు. నరేంద్ర మోడీ పదేండ్ల పరిపాలన కాలంలో దేశ సంపదనంత అంబానీ, ఆదానిలాంటి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి దేశంలో ఉన్న పేద విద్యార్థులకు కనీసం విద్యను అందించలేక పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిడిఎస్ యూ వీరబోయిన లింగన్న, పిడిఎస్ యూ నాయకులు గోపి, సాయి, చరణ్, సంతోష్, అనిల్, అరవింద్, చింటూ, తేజ, రమేష్, శేఖర్, మహేందర్, వంశీ, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ ఎల్ విశ్వనాథంకు విప్లవ జోహార్లు

**కేసముద్రం, విశాలభారతి:** ఐఎఫ్టియు కేసముద్రం తొర్రూర్ ఏరియా కమిటీ తరపునఎల్ విశ్వనాథం చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఐఎఫ్టియు మహబూబాద్ జిల్లా కార్యదర్శి సివారపు శ్రీధర్ మాట్లాడుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎల్ విశ్వనాథం అకాల మరణం పట్ల తెలంగాణ రాష్ట్ర ఐ ఎఫ్ టి యు శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతి గురి అయ్యారు. ఆయన భౌతికంగా ఇక లేరన్న వార్త తెలిసి ఐ ఎఫ్ టి యు శ్రేణులు షాకు గురయ్యారు. కామ్రేడ్ విశ్వనాథం మరణం పట్ల ఐఎఫ్టియు మహబూబాబాద్ జిల్లా కమిటీ కేసముద్రం తొర్రూర్ ఏరియా కమిటీ కమిటీ తీవ్ర విచారాన్ని, సంతాపాన్ని తెలియజేస్తుంది. ఆయన ఉద్యమ సహచరులకు, కుటుంబానికి, బంధుమిత్రులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తుంది.కామ్రేడ్ విశ్వనాథం అకాల మరణం విప్లవ కార్మిక ఉద్యమానికి ప్రత్యేకించి ఐఎఫ్టియు రాష్ట్ర ఉద్యమానికి భద్రాది కొత్తగూడెం జిల్లా ఐఎఫ్టియు కార్మిక ఉద్యమానికి తీవ్ర నష్టమని విశ్వనాథం సహచరులుగా భావిస్తున్నాం. కామ్రేడ్ ఎల్ విశ్వనాథం ఆశించిన కార్మిక విప్లవోద్యమ కర్తవ్యాలను సాకారం చేయడానికి ఆయన అమరత్వం సాక్షిగా కామ్రేడ్ విశ్వనాథం స్వప్నించిన ఆశయ సాధనకు పునరంకితమవుతామని తెలియజేస్తూ మరోసారి ఐఎఫ్టియు కేసముద్రం తొర్రూర్ ఏరియా కమిటీ తరపున విప్లవ జోహార్లు అర్పిస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ నాయకులు బట్టు నాగేశ్వరరావు, ఏరియా కమిటీ అధ్యక్షులు బట్ట మేకల రాజు, హమాలి యూనియన్ అధ్యక్షులు మిట్ట గడుపుల వెంకన్న, సీట్ల సంజీవ, కాసు సూరయ్య, పిర్నాకి శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, కోడి పర్వతాలు, జోగేంద్ర యాదవ్, సురేష్ శ్రీను భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**మద్దిరాల, విశాలభారతి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులపై దృష్టి సారించాలని, గ్రామాల్లో పర్యటించాలని, హై రిస్క్ గ్రామాలను గుర్తించి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. జెడ్పి పాఠశాలను సందర్శించి పిల్లలకు మంచి విద్యాబోధన అందించాలని సూచించారు. విద్యార్థులకు అందచేసిన పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు అలాగే ఏక రూపా దుస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి త్వరలో పరిష్కరించాలని సూచించారు. తదుపరి శ్రీలక్ష్మి ఫెర్టిలైజర్ షాప్ ను తనిఖీ చేసి స్టాక్ వివరాలు అలాగే రోజు వారీ రైతుల రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. రైతులకు ప్రభుత్వ ధరలకంటే ఎక్కువగా అమ్మితే చర్యలు తీసుకుంటామని అలాగే బోర్డ్ పై స్టాక్ వివరాలను తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిడి మధుసూదన్ రాజు, మద్దిరాల తహసీల్దార్ అమీన్ సింగ్, ఎంపిడిఓ సత్యనారాయణ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## రైతాంగ పోరాట తొలి అమర వీరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య

- ఖమ్మంలో జరిగే దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సభకు తరలిరండి



**నూతనకల్, విశాలభారతి:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమర వీరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా ఖమ్మంలో ఈ నెల 4న జరుగు సభను జయప్రదం చేయాలంటూ నూతనకల్ మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు పాల్గొని మాట్లాడుతూ నైజాం కాలంలో దేశముఖ్, భూస్వాములు, పటేల్, పట్వారీలు, జాగిర్దారుల నిరంకుశత్వ విధానాలను, వేట్టి చాకిరినీ వ్యతిరేకిస్తూ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాయుధ పోరాటాన్ని కొనసాగించరన్నారు. అనేకమంది ఈ పోరాటంలో అమరత్వం చెందారని, దీనిలో తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్యని కొనియాడారు. విస్నూరు రామచంద్రారెడ్డి తల్లి జానకమ్మ కడవెండి గ్రామంలో పేద ప్రజలతో వెట్టి చాకిరి చేయించుకుంటూ అధిక వడ్డీలను వసూలు చేస్తూ, ప్రజలపై క్రూరంగా వ్యవహరించడాన్ని వ్యతిరేకిస్తూ ఆ గ్రామ ప్రజలు ఆంధ్ర మహాసభ నాయకత్వంలో పోరాడారని, ఆ పోరాటంలో కామ్రేడ్ దొడ్డి కొమరయ్య ముందు భాగంలో ఉన్నాడని అన్నారు. ఆయన అమరత్వమే సాయుధ పోరాటానికి కీలకమైందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతంగా పోరాటమే నేటికీ స్ఫూర్తిదాయకంగా కొనసాగుతుందని ఆ మార్గంలోని అర్ధవలస, అర్ధ భూస్వామ్య విధానంకు వ్యతిరేకంగా నూతన ప్రజాస్వామిక విప్లవం ను కొనసాగిస్తున్నామని అన్నారు. ఖమ్మంలో జూలై 4న జరిగే దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సభకు ప్రజలు ,ప్రజాస్వామ్యవాదులు ,సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతుకుల సంఘం మండల కార్యదర్శి ముప్పాని సుదర్శన్ రెడ్డి, పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు మున్న అశోక్, పి వై ఎల్ మండల నాయకులు మణికుమార్, పార్టీ నాయకులు గడ్డం పాపయ్య, దామెర శీను, రాజు, జట్టి సాయి, బోలగాని గణేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## జోనల్ కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ లచ్చిరెడ్డి

**ఎల్బీనగర్ విశాలభారతి :**నూతన ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని జిహెచ్ఎంసి కార్యాలయంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ ని కోరడం జరిగింది.



## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి

- చిన్నపిల్లలతో వెట్టిచాకిరి చేయిస్తే క్రిమినల్ కేసులు
- ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ, విశాలభారతి:** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అన్నారు. నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆపరేషన్ ముస్కాన్10 కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ నిరాదరణకు గురైన, తప్పిపోయిన, వెట్టి చాకిరికి గురౌవుతున్న బాలబాలికలను గుర్తించి వారిని సంరక్షించడం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం జనవరిలో ఆపరేషన్ స్మైల్, అదేవిధంగా జులైలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. జూలై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా ఈ యొక్క ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. 18సంవత్సరాల లోపు తప్పిపోయిన, వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు మెకానిక్ షాపులలో, హోటళ్లలో, వివిధ కంపనీలలో పనిచేస్తూ రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్పీ రాములు నాయక్, యస్బి డియస్పీ రమేశ్, డి.సి.ఆర్.బి డియస్పీ సైదా, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ కృష్ణ, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ సక్కుబాయి,అస్సిస్టెంట్ లేబర్ ఆపిసర్ రాజు, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## అభియోగాలు నిజం కాదు

- మావోయిస్టు లేక పై స్పందించిన విలేకరి



**బెల్లంపల్లి విశాల భారతి** గత నెల జూన్ 28న భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు సింగరేణి కోల్ బెల్ట్ కమిటి కార్యదర్శి ప్రభాత్ పేరుతో బెల్లం పల్లి పట్టణానికి చెందిన శివ ప్రసాద్, బద్రి వెంకటేశ్వర్లను హెచ్చరిస్తూ విడుదల చేసిన ప్రకటన పై విలేకరి బద్రి, శివ ప్రసాద్ స్పందించారు. ఈ మేరకు మంగళవారం బెల్లంపల్లి పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బద్రి, శివ ప్రసాద్ మాట్లడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు సింగరేణి కొల్ బెల్ట్ కమిటి కార్యదర్శి ప్రభాత్ విడుదల చేసిన ప్రకటనలో తన పై చేసిన అభియోగాలు నిజం కావని, ఒక్కసారి ఈ విషయం పై సింగరేణి కోల్ బెల్ట్ కమిటీ పునరాలోచన చేయాలన్నారు. తన పై చేసిన అభియోగాలు నిజం అని నిరూపన అయితే ప్రజా క్షేత్రంలో బహిరంగ క్షేమాపణ చెప్పడానికి తాను సిద్దంగా ఉన్నానన్నరు. అంతే కాకుండా కొంత మంది గుర్తు తెలియని దుండగులు మావోయిస్టు ప్రకటను అధారంగా చేసుకోని తన పై కత్తులతో దాడి చేసారని తనకు ప్రాణ భయం ఉందన్నారు. విలేకరిగా సమాజంలో నేలకొంటున్న ప్రజల సమస్యలను నిత్యం తాను బహిర్గతం చేస్తుండడంతో కొంత మంది కావాలనే భారత కమ్యూనిస్టు పార్టీ సింగరేణి కొల్ బెల్ట్ కమిటిని తప్పుదోవ పట్టించే విధంగా తన తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ తాను తెలియక ఏదైన తప్పు చేసి ఉంటే క్షమించాలని కొరారు.

## అనుమానాథస్పద స్థితిలో వ్యక్తి మృతి

- ఆలస్యంగా వెలుగులోకి కేసు నమోదు

**బయ్యారం,విశాలభారతి:** మండలంలోని ఉప్పలపాడు పంచాయతీ పరిధిలో లక్ష్మీ నర్సింహాపురం గ్రామ సమీపంలో ఎస్సీ కాలనీ కు చెందిన వంగూరి మురళి (25) అనుమానాదస్పస్థితిలో ఉరి వేసుకొని మృతి చెందాడు. మృతుడు గత నాలుగైదు రోజుల క్రితం మృత్యువాత పడినట్లు స్థానికులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు ముత్యాలమ్మ గూడెం లో ట్రాక్టర్ డ్రైవర్ గా విధులు నిర్వహించేవాడని, గత 5 రోజులుగా మృతుడు ఇంటికి రాకుండా కనిపించకపోవడంతో మంగళవారం చుట్టుప్రక్కల వెతకటంతో ఓ చెట్టుకు ఉరివేసుకొని దుర్వాసనతో మృతుడు గుర్తుపట్టలేనంత స్థితిలో ఉన్నాడు. స్థానికులు ఎవరు కూడా మృతుడు వద్దకు వెళ్లేందుకు సహాసం చేయలేదు మృతుడు తల్లి ఎల్లమ్మ మరణించిన వ్యక్తి తమ కుమారుడిదిగా నిర్ధారణ చేశారు. తమ కుమారుడు ఆత్మహత్య చేసుకునే అంత పిరికి వాడు కాదని, ఎవరో కావాలని చంపి, ఆత్మహత్యగా చిత్రీకరించారని అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారి ఫిర్యాదు మేరకు సిఐ రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## డైరీ అభివృద్ధికి కృషి చేయాలి

- డైరీ పాలకవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే

**చిట్యాల, విశాలభారతి:** చిన్నకాపర్తి గ్రామ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ దాసరి సైదులు, డైరెక్టర్లు మెట్టు ఇందిరమ్మ, మెట్టు ఎల్లమ్మ, ఎడ్ల మల్లయ్య,పటేల్ అమృతా రెడ్డి, పొలిమేర పర్వతాలు, పాకాల యాదయ్య, వలిగొండ యాదయ్య, మామిడి శ్రీను లని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సంఘంలో రైతుల సభ్యత్వాలను పెంచుతూ పాల ఉత్పత్తులను పెంచే విధంగా రైతులకు సూచనలు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆవుల సుందర్, మెట్టు వెంకటేశం, వలిగొండ సోమయ్య, వలిగొండ సత్యనారాయణ, మెట్టు నాగ శంకర్, మెట్టు నరసింహ, గంధం రాజ్ కుమార్, నందిపాటి అశోక్, పాల్గొన్నారు.



## నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**తొర్రూరు, విశాలభారతి:** నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు.ఈసందర్బంగా బీజేవైఎం తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు కాగు నవీన్ మాట్లాడుతూ నీళ్ళు, నిధులు, నియామకాలు అంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారనేది జగమెరిగిన సత్యం అని, గత బీర్ ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపించినట్లుగానే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంథాలో నడుస్తూ హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుందని ఈ మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత తరపున, నిరుద్యోగుల తరపున బిజేవైఎం గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తూనే ఉంది. అయినప్పటికీ ఈ నియంతృత్వ ప్రభుత్వం కనీస స్పందన లేకుండా కాలం గడిపేస్తుందని నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.



## రుణమాఫీ రెండు నెలల లోపు అందిస్తాం

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- సీతారామ ప్రాజెక్టుతో జిల్లా సస్యశ్యామలం

**డోర్నకల్, విశాలభారతి:** రాష్ట్ర రెవెన్యు, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి డోర్నకల్ మండలం చాప్లా తండా గ్రామంలోని సీతారామ ప్రాజెక్ట్ కాల్వ పనులను ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రు నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ తో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టు డిజైన్ ను మ్యాప్ ద్వారా ఇప్పటివరకు జరిగిన ప్రాజెక్టు పనులు, కొనసాగుతున్న కెనాల్స్ పనులు, భూ సేకరణ, ప్రాజెక్టు పూర్తి కావడానికి కావలసిన నిధులు, ఎదురవుతున్న సమస్యలను ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు మంత్రులకు వివరించారు.ఈ ప్రాజెక్టు సందర్శన లో బాగంగా మీడియా తో ముచ్చటించారు. రాష్ట్ర రెవెన్యు, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు 2 లక్షల రుణమాఫీను రెండు నెలల లోపు అందిస్తాం అన్నారు. ఈ ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట వేస్తున్నామన్నారు. పెద్దవాళ్ళకి వైద్యం చేసే కార్యక్రమాన్ని ఆరు గ్యారంటీలలో బాగంగా పెదోళ్ళకి అండగా ఉంటాం అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రభుత్వం వచ్చి 90 రోజులలో సుమారు 30 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. సీతారామ ప్రాజెక్టుతో మహబూబాబాద్ జిల్లా సస్యశ్యామల మవుతుందన్నారు. పర్యటనలో మంత్రి వెంట రెవెన్యు అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, మహబూబాబాద్ ఆర్డీవో ఎల్.అలివేలు, అదనపు ఎస్పీ తిరుపతి రావు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొనారు.

## కమ్యూనిజానికి మరణం లేదు

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయ నాయుడు



**పాలకీడు, విశాలభారతి:** కమ్యూనిజం అజయమైనదని, దానికి మరణం లేదని, సూర్యచంద్రులు ఉన్నంత వరకు ఈ భూ ప్రపంచంలో మానవ మనుగడ ఉన్నత కాలం కమ్యూనిజం అజయంగా ఉంటుందని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. మంగళవారం నాడు ఆయన పాలకవీడు మండల కేంద్రంలో మండల సిపిఐ కార్యదర్శి ముల్ల జానయ్యతో కలిసి ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.. ప్రపంచంలో మొట్ట మొదటి రాజకీయ పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని, భారత దేశంలో నూరేళ్ల ఘన చరిత్ర గల కమ్యూనిస్టు పార్టీలో పని చేయడం ఎంతో గొప్ప విషయం అని నాటి స్వాతంత్ర్య పోరాటంలో ఆ తర్వాత తెలంగాణ సాయుధ పోరాటంలో సిపిఐ పార్టీ మహోన్నతమైన పాత్ర పోషించిందని, ముఖ్యంగా భారతదేశ రాజకీయ చిత్రపటంలో నల్లగొండ జిల్లా ది ప్రత్యేక స్థానం అని చుట్టుముట్టు సూర్యపేట నట్ట నడుమ నల్లగొండ ఆవాల గోల్కొండ గోల్కొండ ఖిల్లా కింద నీ ఘోరీ కడతం కొడుకో నైజాము సర్కరోడా అంటూ బండి యాదగిరి రాసిన చారిత్రాత్మకమైన పాటలతో యువతను ఉద్యమ బాట పట్టించి నైజామోడి పైజామా ఉడిందాకా పరుగు తీయించిన ఘన చరిత్ర ఉమ్మడి నల్లగొండ జిల్లాది అని, పాలకవీడు మండలంలో పోడుభూముల కోసం, రైతాంగానికి గిట్టుబాటు ధర కోసం, రైతుల పక్షాన నిలబడి పోరాడుతుందని ఆయన గుర్తు చేశారు.

## ఘాట్ కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం

■ **మనస్పదంతో 13 సం బాబు ఆత్మహత్య**

**విశాలభారతి,ఘాట్ కేసర్** : ఘాట్ కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది మనస్పదంతో 13 సంవత్సరాల బాబు ఆత్మ హత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది.వివరాలు ఈ విధంగా ఉన్నాయి వికారాబాద్ కి చెందిన ఈదుల గంటి ఇందిరా బతుకు దెరువు కోసం ఘాట్ కేసర్ లోని శివా రెడ్డి గుడలో కుమారుడు రాజుతో జీవనం సాగిస్తుంది.రాజు బొల్లారం ప్రభుత్వ పాఠశాలలో నాలుగవ తరగతికి చదువుతూ అక్కడే హాస్టల్ లో ఉండే వాడు.వేసవి కాలం సెలవులు కావడంతో తల్లి ఇందిరా వద్దనే ఉన్న కుమారుడు రాజు.ఇటీవల పాఠశాలలు రి ఓపెన్ కావడంతో ఐదువ తరగతి చదవడానికి బొల్లారం ప్రభుత్వ పాఠశాలకు వెళ్లిన తల్లి కుమారుడు రాజు.బొల్లారం పాటశాల యాజమాన్యం హాస్టల్ సదుపాయం ఈసారి లేదు అని చెప్పడంతో పాఠశాల నుండి వెనుదిరిగి తల్లి కుమారుడు.ఈ నెల 1 వ తేదీన ఐదోవ తరగతి చదువు కోవడం కోసం తల్లి కుమారుడు మహబూబ్ బాద్ లోని గురుకుల్ పాఠశాలకు వెళ్ళరు.అక్కడ ఉన్న గురుకుల్ పాఠశాల ఉపాధ్యాయులు రాజు నీ కొన్ని ప్రశ్నలు వేశారు.ఉపాధ్యాయులు తల్లి ఇందిరకు మి బాబుకి ఏమి రావడం లేదు కుమారుడికి సీటు ఇవ్వలేము అని తేల్చి చెప్పడంతో వెనుదిరిగి ఇంటికి వచ్చిన తల్లి కుమారుడు.తల్లి కుమారుడు ఇద్దరు ఇంటికి వచ్చాక కుమారుడు రాజు తల్లితో అమ్మ నాకు చదువు ఏమి రావడం లేదు ఎట్లా అని చాలా బాధపడుతూ చెప్పాడు. తల్లి కుమారుడిని ఓదార్చింది ఏమి కదులేర ఎవరైనా



బాధిలాడి స్కూల్ లో చేర్పిస్తను అని సర్ది చెప్పింది.కానీ మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో శివా రెడ్డి గూడలోని ఇంట్లో చీరతో ఇనుప రాడుకి ఉరివేసు కొని ఆత్మ హత్య చేసుకున్నాడు.చదువు రావడంలేదు అని ఆత్మ హత్య చేసుకున్నాడు రాజు అని విషయం తెలిసిన కాలని వాసుల మనస్సు చెలించి పోయింది. ఇందిరా భర్త చనిపోయాడు ఇందిరకు ఇద్దరు కూతుర్లు శ్రీ వాణీ,శివాని విరి వివాహం అయింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ఘాట్ కేసర్ పోలీసులు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ హాస్పటిల్ కి తరలించారు

## ఓయూ జేఆర్ గా యం.శ్రీనివాస్

■ **విశేష అనుభవం, మెరిట్ కు మారుపేరు**
■ **సంస్కరణలు, ఉద్యోగుల అభ్యున్నతికి కృషి**
■ **ఘనంగా ఉద్యోగుల సన్మానం**

**సికింద్రాబాద్, విశాలభారతి:** ఉస్మానియా విశ్వవిద్యాలయం నూతన జాయింట్ రిజిస్ట్రార్ (పరిపాలన విభాగములో)లో యం.శ్రీనివాస్ నియమితులయ్యారు. ఓయూ రిజిస్ట్రార్ ప్రో.పి.లక్ష్మీ నారాయణ నుండి నియామక పత్రము స్వీకరించారు. శ్రీనివాస్ 1986 సం, లో ఓయులో జూనియర్ అసిస్టెంట్ గా విధుల్లో చేరి ,సీనియర్ అసిస్టెంట్ గా, సూపరింటెండెంట్ గా, ఎఆర్ గా, ప్రస్తుతం డిప్యూటీ రిజిస్ట్రార్ గా పనిచేస్తు జాయింట్ రిజిస్ట్రార్ గా నియమితులయ్యారు. అన్ని విభాగాల్లో మెరిట్ ఆధారంగా ఇక్కడికి చేరుకున్నారు. శ్రీనివాస్ పాలక మండలి సమావేశల్లో , ఫైనాన్స్ కమిటీ సమావేశల్లో , ఓయూ బడ్జెక్టు రూపకల్పన లో , విశేష అనుభవం తో సేవాలు అందజేశారు. సచివాలయంలో ఉన్నత అధికారులతో సన్నిహిత సంబంధాలు కలిగిన ఉన్న శ్రీనివాస్ ఓయూ కు బ్లాక్ గ్రాంట్స్ తీసుకు రావడం లో ముందు ఉన్నారు. ఓయూ లో పలు సంస్కరణలకు కృషి చేస్తానని, ఉద్యోగుల మరియు యూనివర్సిటీ అభ్యున్నతికి తోడ్పాటు చేస్తానని చెప్పారు.



**బోదనేతర ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో సత్కారం.**

మూడు బోధ నేతర ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో జాయింట్ రిజిస్ట్రార్ గా ప్రమోషన్ పొందిన ఎం .శ్రీనివాసు ను సోమవారం పరిపాలన భవన్ లో పూలమాలలతో శాలువలతో ఘనంగా సన్మానించారు. ఓయూ లో సుధీర్గా పాలన అనుభవం ఉన్నటువంటి పాలనా దక్షుడు అదేవిధంగా ఉమా యూనివర్సిటీలో అణువణువు తెలిసినా అనుభవజ్ఞుడు యూనివర్సిటీ చట్టం పట్ల యూనివర్సిటీలో సర్వీస్ రూల్స్ పట్ల యూనివర్సిటీ బడ్జెట్ మీద సంపూర్ణ అవగాహన కలిగినటువంటి అధికారి మరి శ్రీనివాస్ అని అధ్యక్షుడు బియాని జ్ఞానేశ్వర్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో జాయింట్ రిజిస్టర్ గా పదోన్నతి పొంది పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారికి మా మూడు సంఘాల తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధిలో అదేవిధంగా సిబ్బందికి సంబంధించినటువంటి విషయాలలో ప్రధానంగా సిపిఎస్ ఓ పి ఎస్ హెల్త్ కార్డులు సాధించుకోవడం కోసం ఈ అనుభవజ్ఞుడైనటువంటి అధికారి సహకారంతో భవిష్యత్తులో యూనివర్సిటీ ఉద్యోగులకు ఉజ్వలమైనటువంటి సంక్షేమ కార్యక్రమాలతో పాటు యూనివర్సిటీ విలువ అభివృద్ధి కార్యక్రమాలకు చేదోడువాదుడిగా ఉండి యూనివర్సిటీని మరో ఉన్నత శిఖరం వైపు ప్రయాణించడం కోసం కృషి చేస్తాం ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షులు జ్ఞానేశ్వర్ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజురావు ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు శివశంకర్, విజయకుమార్, అక్బర్ బేగ్, అశోక్ కుమార్, శంకరయ్య, రాకేష్, భూమా రావు, శంకర్ నాయక్, బిక్షపతి, రాజేశ్వర రావు ,రాజేశ్వర్ జలీల్, రాజేష్, మెహతాబ్,యూసఫ్ పాషా పాల్గొన్నారు.



## జన్మదిన శుభాకాంక్షల వెల్లువలు

**ఇబ్రహీపట్నం, విశాలభారతి:**ఆదిభట్ల మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యుడు పల్లె గోపాల్ గౌడ్ మంగళవారం జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ యువకులు , కార్యకర్తలు కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేశారు. స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ అందుల వసతిగృహం ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అందులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మడుపు శివసాయి మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి శ్రమిస్తున్న గోపాల్ గౌడ్ ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు ప్రజలకు సేవలందించాలని మనస్ఫూర్తిగా భగవంతుడిని కోరుకుంటున్నామని అన్నారు. భవిష్యత్ లో మరిన్ని పదవులు చేపట్టాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సాయి ముదిరాజ్ , మణికంఠ , రాఘవేందర్, శివ యాదవ్ , తదితరులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

■ **అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి**

**పటాన్ చెరు(అమీన్ పూర్),విశాలభారతి :**ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు కట్ట పై గల శ్రీ సాయిబాబా దేవాలయంలో 21 రోజుల సాయిబాబా మాల దీక్షను ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు



బాలరాజు, బిఆర్ఎస్ యువ నాయకులు తుమ్మల రుష్వంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఐదేళ్లలో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాం

■ **పటాన్ చెరు ఎంపీపీ సుష్మాశ్రీ వేణుగోపాల్ రెడ్డి**
■ **ఎంపిటిసిలకు, తాజా మాజీ సర్పంచులకు ఘన సన్మానం**

**పటాన్ చెరు,విశాలభారతి :**ఐదేళ్ల పదవి కాలంలో పటాన్ చెరు మండలాన్ని అభివృద్ధి పథంలో పయనించేలా శాయశక్తులా కృషి చేశామని పటాన్ చెరు ఎంపీపీ సుష్మాశ్రీ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్ చెరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుష్మాశ్రీ వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన ఎంపీటీసీలకు ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పటాన్ చెరు జడ్పీటీసీ సుప్రజ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుష్మాశ్రీ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... తనకు సహకరించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీటీసీగా గెలిచినప్పుడు తాను పుట్టి పెరిగిన భానూర్ గ్రామం తప్పా ఏదీ తెలియదని, ఐదేళ్లుగా ఎంపీపీగా ఎన్నో గ్రామాల్లో పర్యటించి అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో, సలహాల సూచనలతో పటాన్ చెరు మండలాన్ని సాధ్యమైనంతవరకు అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. పార్టీలకతీతంగా తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పటాన్ చెరు జడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. లక్షల్లో జీతాలిచ్చే కార్పొరేట్ సంస్థ ఉద్యోగాన్ని వదులుకుని ప్రజా సేవ చేయాలని లక్ష్యంతో పది వేల వేతనం ఉన్న జడ్పీటీసీకి పోటీ చేసి రాజకీయ అరంగేట్రం చేసినట్టు తెలిపారు. ఐదేళ్ల పదవీ కాలంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో పటాన్ చెరు మండలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసుకోవడం జరిగిందని అన్నారు. అనంతరం జడ్పీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, పటాన్ చెరు సుప్రజ వెంకట్ రెడ్డి, అమీన్ పూర్ జడ్పీటీసీ గంగుల సుధాకర్ రెడ్డి, కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్ తో పాటు ఎంపీటీసీలను, తాజా మాజీ సర్పంచ్ లను ఎంపీపీ సుష్మాశ్రీ వేణుగోపాల్ రెడ్డి శాలువాతో సన్మానించి బుద్ధుని విగ్రహాన్ని అందజేశారు. అనంతరం ప్రజాప్రతినిధులంతా కలిసి ఎంపీపీ సుష్మాశ్రీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యాదగిరి, వివిధ శాఖల మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ పండుగలో పనులన్నీ పూర్తి చేస్తాం

■ **ఎల్బీనగర్ జోనల్ కమిషనర్**

**ఎల్బీనగర్, విశాలభారతి :**హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కుమ్మరి కుంటను జోనల్ కమిషనర్ హేమంత కేశవ్తో కలిసి స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించారు. కుమ్మరి కుంట చుట్టూ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కార్పొరేటర్ జోనల్ కమిషనర్ను కోరారు. అనంతరం బాతుల చెరువును పరిశీలించి స్థానికంగా వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసేలా చూస్తామని అన్నారు. బతుకమ్మ పండుగలోగా ఈ పనులన్నీ పూర్తి చేసేలా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ యాదయ్య , ఈఈ రమేష్ బాబు, డిఈ దామోదర్ రావు , టౌన్ ప్లానింగ్ ఏసీపీ పావని,ఏఈ చంద్ర శేఖర్ గారు, శానిటేషన్ డి ఈ లావణ్య , ఏంటోమలజీ డిఈ రవీందర్ ,ఎలక్ట్రికల్ డిఈ పున్న నాయక్, బీజేపీ మల్కాజ్గిరి పార్లిమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ ,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల భోజనశాలకు స్థలం కేటాయించండి

■ **ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి గ్రామస్థులు వినతి**

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి :**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం భోజనశాలకు స్థలం కేటాయించాలని మంగళవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి మేడిపల్లి నక్కర్త గ్రామస్థులు కోరారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అమెజాన్ కంపెనీ వారు విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజనానికి భోజనశాల కోసం నూతన భవంతిని నిర్మించడానికి ముందుకు వచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా అమెజాన్ కంపెనీ వాళ్లకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. భోజనశాల బిల్డింగ్ కోసం పాఠశాలలో సరైన స్థలంలో నిర్మాణం చేపట్ట లేకపోనందున మరొక అనుకూలమైన స్థలంలోకి మార్చాలని కోరారు. పాఠశాలలో శిథిలావస్థకు చేరిన పాత భవనాలను తొలగించి అదే స్థలంలో నూతన బిల్డింగులను ఏర్పాటు చేయాలని కోరారు. విషయంపై మల్ రెడ్డి రంగారెడ్డి స్పందిస్తూ గ్రామస్తులు తీర్మానం చేసిన విధంగా నూతన భవనాన్ని నిర్మించవలసిందిగా అధికారులకు ఆదేశించారు. స్పందించిన ఎమ్మెల్యేకి గ్రామ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల సంపత్ , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బాలాజ్, వార్డ్ సభ్యుడు కీర్తి మధుకర్ రెడ్డి , ముచ్చర్ల సురేష్, దెంది సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దొగ్గల కరుణాకర్ కు ఓయు డాక్టరేట్

**సికింద్రాబాద్, విశాలభారతి:**వరికోల్ వాసి దొగ్గల కరుణాకర్ కు కామర్స్ లో డాక్టరేట్ పట్టా పొందారు. ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగంలో దొగ్గెల కరుణాకర్ పీహెచ్డీ పట్టా అందుకున్నారు. డాక్టర్ కరుణాకర్ నూతన అంశం "వస్తు సేవల పన్ను (జీఎస్టీ)" పై పరిశోధన చేశారు. ఈ అంశంపై బహు కొద్ది మంది మాత్రమే పరిశోధన చేసి డాక్టరేట్ పొందిన వారిలో కరుణాకర్ ఒకరు. దక్షిణ భారతదేశంలో ఈ అంశం పైన తెలుగు రాష్ట్రాలలో తాను ప్రథమ అధ్యయనం చేసిన్నట్లుగా డాక్టర్ కరుణాకర్ చెప్పారు. ఉస్మానియా యూనివర్సిటీలో పనిచేసి రిటైర్అయిన ప్రొఫెసర్ సులోచన ఆధ్వర్యం, పర్యవేక్షణలో, తాను పిహెచ్డి (పరిశోధన) చేశానని గర్వంగా చెప్పారు. ప్రొఫెసర్ సులోచన దక్షిణ భారతదేశంలోనే కామర్స్ లో పీహెచ్డీ పట్టా పొందిన మొట్టమొదటి మహిళా డాక్టరేట్ మరియు ప్రొఫెసర్. వద్ద పరిశోధన చేసిన విద్యార్థి అని సగర్వంగా తెలియజేశారు. డాక్టర్ కరుణాకర్ కు ఈ



సందర్భంగా అధ్యాపకులు, కుటుంబ సభ్యులు ప్రొపెసర్స్ డా. కరుణాకర్ ను అభినందించారు.



## రేణుక ఎల్లమ్మ కళ్యాణ ఆహ్వాన పత్రిక ఆవిష్కరించిన కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి

**ఎల్బీనగర్ విశాలభారతి:**హయత్ నగర్ మండల్ ఆఫీస్ ఆవరణలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కల్యాణ మహోత్సవం ఈనెల 23న జరుగనున్న సందర్భంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులతో కలిసి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన శుభ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ , డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప , పాండల శ్రీధర్ , ఆలయ కమిటి మాజీ అధ్యక్షులు ఎర్ర రవీందర్ , స్వామి , పిట్టల జంగం, కమిటి సభ్యులు నాగభూషణం , శ్రీనివాస్ , శ్రీధర్ , రవి , సతీష్ , నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



## దండోరా రజోత్సవాలను జయప్రదం చేయండి

■ **ఎంఆర్ పిఎస్**

**ఎల్బీనగర్ విశాలభారతి:**మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడి 30 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈనెల 7న రవీంద్రభారతిలో రథోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి జీడి నరసింహ మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంఘ పాక ఏసోబు మాదిగ, జాతీయ మహిళా అధ్యక్షురాలు ఆకారపు రుక్కమ్మ మాదిగ తెలిపారు. ఎల్బీనగర్ రింగ్ రోడ్డు నుండి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు భారీ బైక్ లతో ర్యాలీగా రవీంద్ర భారతి కి బయలుదేరుతామని ప్రతి ఒక్కరు విధిగా హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సిహెచ్ రామస్వామి మాదిగ, సంజన్న మాదిగ, వర్కాల బిక్షపతి మాదిగ, వెంకన్న మాదిగ, వీరబాబు, క్రాంతి కుమార్, జలంధర్, గుండె రాజు, గట్టు శంకర్, మిడతనపల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.





## ప్రతి కాలనీకి మంచినీటి సరఫరా

■ **మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి**

**పటాన్ చెరు(అమీన్ పూర్),విశాలభారతి:** పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీకి మంచినీటిని అందించేందుకు కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో హెచ్ఎమ్డబ్ల్యూఎస్ అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్దేశించిన విధంగా ప్రతి కాలనీకి మంచి నీటిని విడుదల చేయాలని సూచించారు. మున్సిపల్ పరిధిలో ఐదు భారీ రిజర్వాయర్లు నిర్మించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావడం జరిగిందని తెలిపారు. నూతన కాలనీలకు సైతం మంచినీటిని అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఆర్వో వెంకట్రామయ్య, హెచ్ఎండబ్ల్యూఎస్ జీఎం నారాయణ, ఏఈ అమిరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## వెంచర్‌ను పరిశీలించిన రెవెన్యూ అధికారులు

■ **ఎఫ్టిఎల్ లో వెంచర్ నిర్మాణం నిజమే అని తేల్చి చెప్పిన అధికారులు**



**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**ఇబ్రహీంపట్నం మండలంలోని పోచారం గ్రామంలో 26 సర్వే నెంబర్ లో అనుమతులు లేకుండానే ప్లాట్లు విక్రైస్తున్నారనీ ఆరోపిస్తూ ఉప్పరిగూడ గ్రామ నివాసి ఎంపల్ల మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ , రెవెన్యూ కార్యాలయంలో ఇటీవలే ఫిర్యాదు చేసారు. స్పందించిన రెవెన్యూ యంత్రాంగం ఇబ్రహీంపట్నం ఇరిగేషన్ ఏఈ రాజ్య లక్ష్మి, ఆర్ఐ పుష్పలత వెంచర్ ను పరిశీలించారు. ఎఫ్టిఎల్ లో వెంచర్ కొంతభాగం జరిగిందని నిర్ధారించారు. అనంతరం ఎఫ్టిఎల్ లోకి వచ్చిన బాగాన్ని మార్క్ వేసి రెండు రోజుల్లో కూల్చివేస్తామని అన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టె ప్రయత్నం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.మళ్ళీ ఎఫ్టిఎల్ లో నిర్మాణాలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com


vishalabharathi Telugu Daily
బుధవారం,
03.07.2024
హైదరాబాద్






# హంపిలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ 'ది ఇండియా హౌస్' గ్రాండ్ గా లాంచ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ థియేటర్లలో నేచురల్ హైస్ ఇచ్చే పాత్ బ్రేకింగ్ చిత్రాలను నిర్మించడానికి ఫిల్మ్ ప్రొడక్షన్ లోకి అడుగుపెడుతున్నారు. 'వి మెగా పిక్చర్స్' బ్యానర్ పై రూపొందనున్న సినిమాలకు యూవీ క్రియేషన్స్ విక్రమ్ రెడ్డి ప్రొడక్షన్ పార్ట్నర్. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ ది కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ 2 వంటి సెన్సేషనల్ చిత్రాలను రూపొందించడంలో పేరుగాంచిన నిర్మాణ సంస్థ, మరో సంచలనాత్మక చిత్రం ది ఢిల్లీ ఫైల్స్ నిర్మాణ భాగస్వామిగా వుంది. గతంలో కార్తికేయ 2 కోసం విజనరీ ప్రొడ్యూసర్‌గా ప్రశంసలు అందుకున్న అభిషేక్ అగర్వాల్‌తో కలిసి పని చేసిన యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్, గ్లోబల్ ఫోర్స్ గా పేరు పొంది, దేశం గర్వించేలా చేసిన రామ్ చరణ్‌తో చేతులు కలిపారు. రామ్ వంశీకృష్ణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా టైటిల్ 'ది ఇండియా హౌస్'. సాయి మంజ్రేకర్ హీరోయన్ గా నటిస్తుండగా, అనుపమ్ ఖేర్ కీలక పాత్రలో కనిపించనున్నారు. తమ ప్రతిష్టాత్మక చిత్రం 'ది ఇండియా హౌస్' ప్రారంభమైనట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. 1905 బ్యాక్ డ్రాప్ లో లవ్, రెవెల్యూషన్ థీం ని ఎక్స్ ప్లోర్ చేసే ఈ పీరియడ్ డ్రామా కోర్ టీం సమక్షంలో హంపి (కిష్కింద) లోని విరూపాక్ష దేవాలయంలో గ్రాండ్ గా పూజా కార్యక్రమం జరిగింది.






# 'కుబేర' నుంచి రష్మిక ఫస్ట్ లుక్

నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిల్మ్ మేకర్ శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ సోషల్ డ్రామా 'కుబేర' మోస్ట్ ఎవెయిటింగ్ పాన్-ఇండియన్ చిత్రాలలో ఒకటి. ఈ చిత్రం నుంచి రష్మిక మందన్న అఫీషియల్ ఫస్ట్‌లుక్ గ్లింప్స్ ఇంటర్నెట్‌లో సంచలనం క్రియేట్ చేస్తూ మాగ్నం ఓపస్ కోసం ఎక్సయిట్మెంట్ ని మరింతగా పెంచింది. అఫీషియల్ లుక్ ని 5 జూలై 2024న లాంచ్ చేస్తుండగా, మేకర్స్ విడుదల చేసిన పోస్టర్‌లో రష్మిక క్యారెక్టర్ పింక్ కలర్ సూట్ ధరించి, ఆమె వెనుక సూట్‌కేస్‌ని లాగుతున్నట్లు ప్రెజెంట్ చేసింది. కొత్త పోస్టర్‌ని విడుదల చేయడంతో పూర్తి లుక్‌ని చూడాలనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. ఇప్పటికే కుబేర నుంచి విడుదలైన సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున అక్కినేని ఫస్ట్ లుక్‌లు దేశవ్యాప్తంగా ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనలు అందుకున్నాయి.



# తిరగబడరసామీ లో ఎంటర్ టైన్మెంట్ చాలా కొత్తగా వుంటుంది

యంగ్ అండ్ ప్రామెసింగ్ హీరో రాజ్ తరుణ్ హీరోగా, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎ ఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'తిరగబడరసామీ'. మాల్వి మల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్ పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ ట్రైలర్ ని గ్రాండ్ గా లాంచ్ చేశారు. పవర్ ఫుల్ యాక్షన్ సీక్వెన్స్ తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది. మాస్ ని అలరించే హై వోల్టేజ్ యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్, ఎంటర్ టైన్మెంట్ హైలెట్ గా నిలిచాయి. రాజ్ తరుణ్ యాక్షన్ మును పెన్నుడూ కనిపించని యాక్షన్ అవతార్ లో అదరగొట్టారు. తన ప్రెజెన్స్, పెర్ఫార్మెన్స్ హైలీ ఎనర్జిటిక్ గా వుంది. హీరోయిన్ మాల్వి మల్హోత్రా క్యారెక్టర్ చాలా డిఫరెంట్ గా డిజైన్ చేశారు. మన్నారా చోప్రా, మకరంద్ దేశ్‌పాండే క్యారెక్టర్స్ కూడా చాలా ఇంట్రస్టింగ్ గా వున్నాయి. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో రాజ్ తరుణ్ మాట్లాడుతూ.. ఈ సినిమాకి అందరం ప్రాణం పెట్టి చేశాం. మా అందరికి కంటే ఎక్కువ కష్టపడింది డీవోపీ జవహర్ రెడ్డి గారు. ఆయన లేకపోతే సినిమా ఇంత అద్భుతంగా వచ్చేది కాదు. ఈ సినిమాలో నన్ను పార్ట్ చేసిన నిర్మాత శివ గారికి థాంక్ యూ. జెబి గారు గ్రేట్ మ్యూజిక్ ఇచ్చారు. మాల్వి వన్ అఫ్ ది బెస్ట్ యాక్టర్. ఈ సినిమాకి పని చేసిన అందరికీ పేరుపేరున థాంక్ యూ. డైరెక్టర్ ఎ ఎస్ రవికుమార్ చౌదరి గారితో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్ పీరియన్స్. ఆయన నాపై ఒక్కసారి కూడా కొప్పడలేదు. (నవ్వుతూ). ఇంత యాక్షన్ పార్ట్ చేయడం నాకు కొత్త. డైరెక్టర్ గారి ఎంకరేజ్మెంట్ తో ఈజీగా చేశాను. ఇందులో ఎమోషన్ , ఎంటర్ టైన్మెంట్ అద్భుతంగా వుంటుంది. ఆడియన్స్ కి ఖచ్చితంగా నచ్చుతుంది. 'తిరగబడరసామీ' త్వరలోనే థియేటర్స్ లో వస్తుంది. దయచేసి అందరూ థియేటర్స్ లో చూడండి. పైరసీని ఎంకరేజ్ చేయొద్దు' అన్నారు.



# 18లక్షల అద్దె వసూల్..

ఒక్కో సినిమాకి 3-4కోట్ల పారితోషికం...ఐటమ్ నంబర్ కి 80లక్షలు.. ప్రకటనలు, సోషల్ మీడియా ప్రకటనల ద్వారా లక్షల్లో ఆదాయం.. ఈ మొత్తం ఆదాయానికి కమర్సియల్ కాంప్లెక్సుల అద్దెల రూపంలో అదనపు ఆర్జన.. వెరసి ఇప్పటికే రెండు దశాబ్దాలుగా పరిశ్రమలో ఉన్న తమన్నా భాటియా సుమారు 120 కోట్ల ఆస్తులు కూడబెట్టిందనేది ఇండస్ట్రీ టాక్. తమన్నా నెలవారీ ఆదాయం భేషుగ్గా ఉంది.. తాజా సమాచారం మేరకు ముంబై ఆస్తి(ఇంటి)పై నెలకు 18లక్షలు ఆదాయం అందుకుంటోంది. అద్దె రూపంలో ఇది వస్తోంది. ముంబై జుహు ప్రాంతంలోని కమర్షియల్ ప్రాపర్టీ ఇదని ప్రాప్‌స్టాక్ షో ద్వారా యాక్సెస్ అయిన పత్రాలు ఈ వివరాల్ని వెల్లడిస్తున్నాయి. జుహు తారా రోడ్‌లోని వెస్ట్రన్ విండ్ బిల్డింగ్‌లో 6065 చదరపు అడుగుల ఆస్తిని తమన్నా కమర్షియల్ ఫార్మాట్ లో రెంట్లకు ఇచ్చారు. ఈ దస్తావేజు జూన్ 27 న రిజిస్టర్ అయింది. నెలవారీ అద్దె నాలుగో సంవత్సరం నుండి రూ. 20.16 లక్షలకు .. ఐదో సంవత్సరం రూ. 20.96 లక్షలకు పెంచేందుకు వీలుగా పత్రాలు రాసుకున్నారు. నానావతి కన్‌స్ట్రక్షన్ వారు తమన్నాకు రూ. 72 లక్షల సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించారు. రిజిస్ట్రేషన్ సమయంలో తమన్నా రూ.2.9 లక్షల స్టాంప్ డ్యూటీ చెల్లించింది. మరో లావాదేవీలో తమన్నా భాటియా ముంబైలోని మూడు ఆస్తులను రూ.7.84 కోట్లకు తనఖా పెట్టినట్లు ప్రాప్‌స్టాక్ యాక్సెస్ చేసిన పత్రాలు చూపిస్తున్నాయి. మొత్తం 2595 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ ఆస్తులు అంధేరీ వెస్ట్‌లోని లోఖండ్‌వాలా కాంప్లెక్స్‌లో ఉన్నాయి. రుణదాత ఇండియన్ బ్యాంక్ .. తనఖా తేదీ మే 30. లావాదేవీకి సంబంధించిన స్టాంప్ డ్యూటీ రూ. 4.7 లక్షలు చెల్లించారు. బాలీవుడ్ నటీనటులు ముంబైలో లగ్జరీ రియల్ ఎస్టేట్ లో పెట్టుబడుల కోసం వెంపర్లాడుతున్నారు. ఇటీవల లగ్జరీ రియల్ ఎస్టేట్ విభాగంలో చాలా మంది స్టార్లు భారీగా ఆస్తులు కొన్నారు. జూన్ 25న నటుడు అమీర్ ఖాన్ ముంబైలోని పాలి హిల్‌లోని అపార్ట్‌మెంట్‌ను రూ.9.75 కోట్లకు కొనుగోలు చేశారు. జూన్ 20న అమితాబ్ బచ్చన్ ముంబైలోని వీర్ సావర్కర్ సిగ్నేచర్ బిల్డింగ్‌లో దాదాపు రూ.60 కోట్లతో మూడు కార్యాలయ యూనిట్లను కొనుగోలు చేశారు. ఈ కార్యాలయ స్థలాలు ముంబైలోని అంధేరి వెస్ట్ ప్రాంతంలోని వీర దేశాయ్ రోడ్‌లోని సిగ్నేచర్ బిల్డింగ్‌లో ఉన్నాయి. జూన్ 3న, యానిమల్, బుల్బుల్, ఖలా వంటి చిత్రాలలో పాత్రలతో పాపులరైన ట్రిప్తీ డిమ్రీ ముంబైలోని బాంద్రా వెస్ట్‌లో రూ. 14 కోట్లకు విలాసవంతమైన ఆస్తిని కొనుగోలు చేసింది. అభిషేక్ బచ్చన్, అర్జున్ కపూర్, బోనీకపూర్, జాన్వీ కపూర్- ఖుషీ కపూర్ సహా పలువురు భారీగా రియల్ వెంచర్లలో పెట్టుబడులు పెట్టారని ఇప్పటికే కథనాలొచ్చాయి.

# భారీ పీరియాడిక్ థ్రిల్లర్ తో హీరో కిరణ్ అబ్బవరం ?



యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు తెలుస్తోంది. కెరీర్ లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ సక్సెస్ అందుకున్న కిరణ్ అబ్బవరం ఇటీవల చిన్న బ్రేక్ తీసుకున్నారు. మంచి కంటెంట్ తో స్ట్రాంగ్ కమ్ బ్యాక్ ఇచ్చేందుకే కిరణ్ అబ్బవరం ఈ బ్రేక్ తీసుకున్నారట. ఏడాది తర్వాత ఆయన తన కొత్త సినిమా వివరాలు చెప్పబోతున్నాడనే టాక్ వినిపిస్తోంది. శ్రీచక్ర ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ లో గోపాలకృష్ణ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని దర్శక ద్వయం సుజీత్, సందీప్ తెరకెక్కిస్తున్నారు. 20 కోట్ల భారీ బడ్జెట్ తో ఈ సినిమా నిర్మాణం కానుందని సమాచారం.ఈ సినిమా కి కిరణ్ ప్రెజెంటర్ గా వ్యవహరిస్తున్నారట. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. సెప్టెంబర్ లేదా అక్టోబర్ లో ఈ సినిమాను గ్రాండ్ రిలీజ్ కు తీసుకొస్తారనే టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాను తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో విడుదల చేయబోతున్నారని అంటున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.